అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక
అష్టావధాని జానపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.
గుంటూరుజిల్లా, పల్నాడుతాలూకా, జానపాడు

సంపుటము ౭ | 1916 సం॥ అక్టోబరు. | సంచిక 10

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0

పోషకులకు రు 10 0 0 చందాదారులకు 2 0 0

చంద్రికాముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur
and published at Jaapadu, by the Editor Ashtavadhani
Janapati Pattabhirama Sastry

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురుపుష్పగిరిస్వాములవారు

2 రాజా బెల్లపురవల రాఘవేంద్రరావు బహద్దూర్, జాగిరిదారుగారు, నవాబుపేట.

పోషకులు.

1 పాములపాటి సుబ్బయ్యగారు, విలేజి మునసబు, సిమ్రిబోలు.

2 రాజా నారయప్పారావు సింహాద్రిఅప్పారావు బహదరు జమీందారులు, నూజవీడు.

3 రాజా వెంకటాద్రి అప్పారావు బహదరు జమీందారుగారు, నూజవీడు.

4 రాజా వాసిరెడ్డి చంద్రమౌళీశ్వర ప్రసాదు బహాదరు మన్నెసుల్తాన్ జమీందారుగారు, ముక్త్యాల.

5 అల్లాడి లక్ష్మణరావుగారు కరణము జంగపల్లి.

6 రామసింగుగారు నెల్లుట్ల పాపురవు సంస్థానము మేనేజరు నెల్లుట్ల.

7 గంగావఝ్ఝుల రామయ్యగారు జిల్లాకోర్టు వకీలు గుంటూరు.

8 తాడేపల్లి లక్ష్మీనరసింహారావుగారు ముక్తాదారు చోల్లేరు.

9 అనంతరెడ్డి దేశాయి [illegible] రెడ్డిపేట.

10 గూడూరు వీరసాంబశివరావు సద్దేశపాండ్యాగారు, మాలెకొండూరు.

సహాయులు.

1 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోజకంపాడు.

2 బీరకాయల రామారావు దేశముఖుగారు రాయగిరి.

3 పరాంకుశం శేషాచార్యులుగారు యాదగిరి.

4 నరసింహాచార్యులుగారు-పట్వారీ-కొలనుపల్లి.

5 తోర్లకొండ హనుమంతరెడ్డిగారు లోలంవగ్గైరా సీగ్ దారు, యల్లారెడ్డిపల్లె.

6 వెంకట నారసింహారెడ్డి దేశముఖుగారు-మిడిదొడ్డి.

7 మెదకు శేషారావు దేశముఖుగారు, నల్లబల్లి.

8 బాక రాజా పరాంకుశరావు దేశముఖుగారు, యాడవరము.

9 హాజీబు వెంకటరామారావుగారు వకీలు సిరిసిల్ల.

10 నరసింహారెడ్డి దేశాయిగారు, కొసరబాద.

11 కామమాను హనుమయ్యగారు నర్సారావుపేట.

12 వెలుగూరి పిచ్చయ్యగారు కొదమగుండ్ల

13 పిల్లలమర్రి సోమయాజులుగారు, తహసీలుదారు నరసారావుపేట.

14 ఈకుమళ్ళ గోపాలరావుగారు, కరణం, అమీదీపురం

15 ఉల్లగంటి వీరరాఘవ [illegible] ముక్తాదారు, ఆనేపురం

16 శ్యామాపంతుల వెం [illegible] రావుగారు తహశీల్ దారు-జగితాల.

అభినవసరస్వతి

సంపుట 8 | జానపాడు. నలనామ సం॥ ఆశ్వీయుజమాసము | సంచిక 10

స్వవిషయము.

చదువరులారా !

ఏతత్పత్రికాధిపతిగారికిఁ బ్రకృతమేర్పడిన పుత్రశోకమునుండి
నిరుత్సాహులై యేపనిచేయుటకును నిచ్ఛగింపకయు నిలు వెడలకయు
నుండిరి- మొదటినుండియు నేతత్పత్రికతో యిత్కించిత్సంబంధముగలిగి
యున్న నేను బత్రిక యాగిపోవుటకుఁ బరితాపపడి కొంతకాలము మెట్టు
లేని సాగించిన దుఃఖము ప్రాతగిలినకొలఁది,ఆయనయే నిర్వహించు
కొనునని యెంచి లాగుకొని వచ్చుచుంటిని గావున నిట్టియుక్కట్టులో నెఱ
రీయవలసిన చందాలను వారు పంపి పుత్రశోకమునఁ బొరలుచున్న
శాస్త్రిగారికిఁ బత్రికాపుత్రికా పరిపాలనముననే భద్రమొదఁగూర్ప్వా
కై మిమ్ముఁ బ్రార్థించుచున్నవాఁడ.

జానపాటి పురుషోత్తం

కృతివిమర్శము

భ్రమభంజని— ఇది యద్వైతానందతీర్థులు వ్రాసిన ప్రభమిరాఁ
ఖండనము-శంకరభగవత్పాదులే బ్రహ్మసూత్రములకుఁ దప్పటర్థము
నువ్రాసిరని స్వాములవారుపడిన భ్రమ యిందు భంజింపఁబడుటచే
దీని కిట్టినామధేయము మలవడియె. గ్రంథకర్త వేదాంతశాస్త్రపన్యా
సముం దీమధ్య నాలుగైదుజిల్లాలలో మహాకీర్తి వడసినట్టియు నిజాము
రాజ్యమునఁ బెదకలెక్టరులగు గోవిందనాయకుఁడుగారు కర్నూలువద్ద
వేపర్లలోఁ జేసిన మహాసప్తాహమున నారునూర్ల శాస్త్రిజ్ఞులమధ్య దిగ్గఁ
కులగు విశిష్టాద్వైతిపండితులతో నైన మతవివాదమున విశిష్టాద్వైత

మును గుదరకుండఁ జేసి యద్వైతమును స్థిరీకరించినట్టియు ననేకసహస్ర విద్వత్పరివేష్టితమగు నుర్గామసభలో వైయాకరణశిరోమణులగు తాతా రాయఁడు శాస్త్రిలవారి రజస్వలావివాహవాదమును దత్సమక్షమున నే ఖండఖండములు గావించినట్టియు మల్లాది రామకృష్ణసోమయాజులు గారు ప్రభాకారులగు స్వాములవారు సంస్కృతమున వేదాంతశాస్త్ర జ్ఞానోపయోగి పాండిత్యముగలవారైనను సోమయాజులుగారికిని స్వాములవారికిని పాండిత్యమునఁ దారతమ్యము చాలఁ గలదు. కావున స్వాములవారి వ్రాఁతయంతయు నయుక్తికముగ నశాస్త్రముగ నిరాకరింపఁబడియె. తనసూత్రములకు భాష్యరచన చేసినతర్వాత వ్యాసులు శంకరాచార్యులం బరీక్షించి స్వాభిప్రాయము సరిగా వెలివడఁ జేయమి నపరితుష్టులైరని పూర్వాపరసందర్భములు విచారింపక శ్రీ స్వాములవారు శంకరనింద కొడిగట్టిరి. అందులకు శ్రీసోమయాజులు గారు స్వాములవారు గైకొనిన వ్యాసపరీక్షాదిక మేశంకరవిజయమందుండెనో యాశంకరవిజయముననే తరువాత మరలఁ గాశీపట్టణమున వ్యాసులు శంకరులకు సాక్షాత్కరించి తత్కృత సూత్రభాష్యమును దగురీతిఁ బ్రశంసించి వారి విజయార్థమై మరల షోడశవత్సరాయుః ప్రదాన మొనర్చిన కథాంశముం జూపి శ్లాఘాపాత్రులైరి. సూత్రభాష్యమును మంగళాచరణము లేకయే యుష్మదస్మదిత్యాది పదప్రయోగముతోనే యారంభించిరనియు మఱియు నేమోయనియు నిత్యాద్యల్పశంకలచే మండన పండిత భట్టపాద విద్యారణ్యాద్యద్వైతవిద్వద్వరులచే నర్చితాంఘ్రులగు శంకరభగవత్పాదుల కీర్తికిఁ గళంకముం గూర్చి తా నొక నూతనమతాచార్యులు గా నెంచిన స్వాములవారివాదమంతయు నిందు నిరస్తమై యాస్తికులగు నఖిలవిద్వాంసులచేతను సత్యాంతస్థనీయమై యలరారుచున్నయది. ఈగ్రంథము వలయువారు బెజవాడ ప్లీడరులగు పాటిబండ వెంకటరమణయ్య పంతులుగారి పేర వ్రాసిన నుచితముగాఁ బంపఁబడును.

చ॥ ధరణిసురాళి భోనములఁ దాఁ గొనిపోవు టెఱుంగఁడంట, యా
కరణముతల్లి భోనమును గ్రక్కొని రాఁ బొడఁగాంచెనంట వీఁ
డరయుఁడు దీనియందుఁగల యర్థము పాఠకులార! మీర, లీ
కరణము కాఁడె బ్రాహ్మణుఁడు, కాఁడన వాతఁడు కోపగింపఁడే॥

ఆ॥ కుంభకారకునకె కొలుతునుబియ్యము
చనివచించెఁ గరణమయ్య తాను
కరణముల్లె కుంభకారుఁడుక్ వచియించ
రజకుఁ డితఁడు క్షి రద్దుపఱచె॥ 258

క॥ కనుగొనుఁ డీసాక్ష్యంబుల నెనయుపరస్పరవిరోధ, మింక బ్రాహ్మణులే
యనువున నన్నముఁగొనిపో రని రుజువయ్యెనొ, వచింపుఁడార్యజనంబుల్॥

ఆ॥ (1) తాండ్రసూరయాభిధానుఁడై కొండూర
నుండెనంటయెవరొ యొక్క వెలమ
యీకలాదులకును నేడవసాక్షిగా
వచ్చె, వీరి నెటుల మెచ్చినాఁడొ॥ 260

తే॥ (2) ఎపుడొ తక్కెళ్ళపాటివీరేశలింగ
మనెడికమసాలి తమయూర నొకరి చెనఁట
లలితకుఁ గంగకుం బ్రతిష్ఠలను, వాని
నర్చనము సేతురఁట బ్రాహ్మణాదిజనులు॥ 261

క॥ నిజమేయని యెంచుదమది
యజమానుఁడుగాఁగనుండి యటుఁ గంకణముక్॥

---

(1)..1911వసం॥10వనవంబరు..7వసాక్షి..తాండ్రసూరయ్య..వెలమ..కొండూరు,

(2) మానుకొండలో గ్రామస్థులొక దేవత ప్రతిష్ఠ చేయించిరి. అచ్చట నామేనల్లునివ్యవసాయపుఁబనులు నాచేతఁ జేయింపఁబడవలసివచ్చెను. ఆప్రతిష్ఠ మదక్కెళ్ళపాటి వీరేశలింగము నొక విశ్వబ్రాహ్మణుఁడు చేసెను-అచట నాగ్రామదేవతకు బ్రాహ్మణులన్నము నివేదనము సేయరు. ఆదేవత పేరు లలితాంబ-ఆదేవాలయములో నేఁటి నుత్సవములు జరుపుటలేదు. ఆలలితాంబాదేవత వీరేశలింగముచేతఁ బ్రతిష్ఠింపఁబడినది. ఆదేవతను బ్రాహ్మణులును బూజింతురు, గంగమ్మయను గ్రామదేవతకు మాత్రము బ్రాహ్మణులు నివేదనము చేయుటలేదు

(1) నిజహస్తంబునఁ దాల్చిన
సుజనుఁడు లేఁడంట యెవరు, చోద్యము కాదే॥ 262

కం॥ ఒక్కఁడు యజమానుండై
నిక్కముగం దద్విధులను నేర్చిన మఱియిం
కొక్కని నాచార్యుఁగఁ గొని
చక్కగ నెఱవేర్పవలయు సత్క్రియ లెల్లన్॥ 263

తే॥ ఇలఁ బ్రతిష్ఠాది సత్కర్మ లెల్ల నిటుల
జరుగవలసిన దైయుండ నెఱుఁగను యజ
మానుఁడున్ లేక కంకణమూనఁబడక
యీప్రతిష్ఠలు జరుపుట కేసఁగు కతము॥ 264

కం॥ విశ్వబ్రాహ్మణులమనుచు। శశ్వద్వాదములుసలుపు స్వర్ణకారులనో
(2) ఈశ్వరప్రతిష్ఠలిట్టు లయాశ్వాచరితంబులగు చునలరఁగఁ బోలున్॥ 265

కం॥ ప్రతివాదుల నెఱుఁగండఁట
ప్రతివాదులనంగ నెవరు? ప్రతిగ్రామమునం

(1) అచ్చటఁ బ్రతిష్ఠ చేయునప్పుడు యజమానుఁడుగాఁ గంకణము కట్టుకొనియున్నవా రెవరును లేరు. విశ్వబ్రాహ్మణునకుఁ బ్రతిష్ఠాధికారము కలదని యూహించెదను. కొండూరులో గాములవారను పేరుతో నొకవిగ్రహము స్థాపింపఁబడియున్నది. ఒకవిశ్వబ్రాహ్మణుఁ డర్చకుఁడైయున్నాఁడు. బ్రాహ్మణాది సర్వజాతులవారిచే హారతి యీయఁబడుచున్నది. అందఱును బంక్తిగాఁ దీరియున్నప్పు డొకవిశ్వబ్రాహ్మణుఁడు దేవవిగ్రహమున కెదుట హారతిఁబట్టుకొని యుండును. (క్రాసు) నేను జానపాడెఱుగను. నాది బెజవాడ తాలూకా. నా గ్రామమునకు మానుకొండ రెండుమైళ్ళదూరములో నున్నది. మేము కమసాలులయిండ్లలో భుజింపము. విశ్వబ్రాహ్మణులు కమసాలులనికూడఁ బిలువఁబడుదురు. వారిలోఁ గొందఱు పాంచాలురనికూడఁ బిలువఁబడుదురు. కొందఱు అగసాలులనఁబడుదురు. వారి కన్నివృత్తులును గలవు. వారిలోఁ గొందఱు పురోహితులుగానున్నారు. మాకు వైదికులే పురోహితులు. విశ్వబ్రాహ్మణులు తమకుమాత్రమే తాము పురోహితులని తలఁచెదను. మే మెవరికిని గాళ్ళుకడుగము. లలితాంబప్రతిష్ఠ 4,5 సంవత్సరములకుఁ బూర్వమైయుండును. తూముజయరాముఁ డిప్పు డక్కడనే యున్నాఁడు. ఆయన వీరేశలింగము ప్రతిష్ఠయప్పు డున్నాఁడు.

(2) నేను ప్రతివాదుల నెఱుఁగను. నాసమ నింటికంటించినారు. ఇంతకుముందే సమనుతీసికొన్నాను. ఆవిగ్రహమును వీరేశలింగము చేసినాఁడు.

దతివాదంబులోన ర్చెడి
పతితులు కమసాలు లెల్లఁ బ్రతివాదు లెకా॥ 266

ఉ॥ కావున వీరిలో నెవరు కావలె నంచు బలాత్కరించి యీ
దేవయుఁ దోడి తెచ్చి యిట దించిరొ, వక్కణముంబొనర్చెఁదా
నీవిధి, బ్రహ్మజాతిపయి నేవముగల్గి మెలంగు వారిలో
నీవగ కాఁ డొకండనుట కేవిధమౌ విచికిత్స లేనుగా॥ 267

తే॥ వచ్చె నమ్మానుకొండని వ్రాసియైన
(1) తూముజయరాముఁ డితనికిఁదోడు గాఁగ
(2) ఇద్దఱిది పాఠ మొక్కటే, యిరువు రొక్క
గురువునొద్దనె పాఠంబు జరుపఁబోలు॥ 268

ఆవిగ్రహమును విశ్వబ్రాహ్మణులు నీటిలో స్నానముచేయించినారు విగ్రహము మీఁద వడ్లుపోసినారు విగ్రహము నూరేగించి తీసికొనివచ్చి యంత్రములతో స్నానము చేయించినారు ఒక యతీశ్వరుఁడు చేయవలసినపద్ధతులను జెప్పుచు నక్కడఁ గూర్చున్నాడు-ఆయన కొక మతములేదు ఊరేగింపై వచ్చినతర్వాత విఘ్నేశ్వరపూజయుఁ బుణ్యాహవాచనమును జరుపఁబడిన వి-ఏది ముందుచేసినారో తెలియదు వైదికులువచ్చి నప్పటికినివా రేమియు జోక్యము కలిగించుకొనలేదు మా గ్రామములో 8 వైదికుల యిండ్లును 6 నియోగుల యిండ్లును నున్నవి. 5,6 విశ్వబ్రాహ్మణుల యిండ్లున్నవి. వీరేశలింగ మన్య గ్రామస్థుఁడు-బ్రాహ్మణాది సర్వమతములవారును దేవతనుఁ గొబ్బరకాయలు కొట్టినారు. అప్పుడు సంతర్పణ యేమియు జరుపలేదు ప్రతిష్ఠయైనతర్వాత రెండుత్సవములు జరిగినవి-శూద్రులు అన్నముఁ బంపినారు- మేము వెలమలము-దాసి జనద్వారమునఁ బంపినాము-బ్రాహ్మణులును వైశ్యులును నన్నము తీసికొనిపోరు కొండూరు మానుకొండలలో మాత్రమే యీయుత్సవమును జూచినాను రాముల వారిపూజ చేయుటకుఁగా నేర్పఱుపఁబడిన స్తంభము నాపినతండ్రి వేయించినదే-అక్కడ నొక గుడి కూడ నున్నది.

(1) 1911వ సం॥ 10వ నవంబరు...8వ సాక్షి...తూముజయరాముఁడు...మానకొండ,

(2) మా గ్రామములో బాలాంబయను దేవత విశ్వబ్రాహ్మణులచే స్థాపింపఁబడినది. ఆప్రతిష్ఠ తక్కిన్ని పాటి వీరేశలింగమువల్ల జరిగినది, భోజనములు శూద్రులు మాత్రమే యర్పించినారు.

తే॥ ఇతఁడు మాయూరి పెదకాఁపు నించుకంత
(1) హెచ్చుతగ్గుగ సదృశులే యెంచిచూడ
అతనికన్న నితనికి శతమెయుంట
సిస్తులోఁ దక్కువ, యిఁకేమి చెప్పవలెను॥ 269

శా॥ ఆ మాయూరికిఁ బెద్దకాఁపయిన బ్రహ్మద్వేషిచారిత్రముల్
వేమాఱు ల్వివరించియుంటి వెనుకన్ నేఁగానఁ దత్తుల్యుఁడే
యీమర్త్యుండును, బ్రాహ్మణుం బిలువకే యేవ్రాఁ పనుల్చేసెనం
చామాన్యుండజను ల్వచింపవిని యత్యానందముం బొందితిన్॥

తే॥ "స్వర్ణకృద్వ్యాజనంబులో నవన మొకటి
సలుపుచున్నాఁడఁ గూడదన్ శాస్త్రమున్నఁ
జెప్పుఁడం"చని మాపోంట్లఁ జేరినట్టి
కందినీలాచలాఖ్యుని బంధువితఁడు॥ 271

తే॥ బొమ్మిరెడ్డ్యన్వయంబునం బుట్టినట్టి
(2) సూర్యనారాయణునినుడు ల్బ్రాహుఁడింక
(3) రెడ్డితెగయెల్లఁ గమసాలియిడ్డయన్న
మారగించిన దైపోయె నతనికతన॥ 272

సీ॥ అల కొండవీడు ముఖ్య బలురాజధానిగా
బహుకాలమేలిన ప్రభులు రెడ్లు
గద్వాల మొదలుగాఁ గలచోట్లఁ బ్రకృతంబు
ధార్మికులౌ జమీందార్లు రెడ్లు

---

(1) నేను రు800 లసిస్తు చెల్లింతును- (క్రిసు) ఆప్రతిష్ఠ సుమారు 5సం॥ లకిందట నైయున్నది నేను బ్రతివాదుల నెఱుఁగను ఆవిగ్రహము నీటిలో స్నానము చేయించఁబడినది వద్లు దానిమీఁదఁబోసి యూరేగింపుచేసి మంత్రములు చెప్పిన తర్వాతఁ గొబ్బరకాయలు కొట్టినతర్వాత గుడిలో స్థాపనచేయఁబడినది...

(2) ... 1911 వ సం॥ 10వ నవంబరు ... 9వ సాక్షి ... బొమ్మిరెడ్డి సూర్యనారాయణ ... రెడ్డి ... ముత్యాలంపాడు,

(3) మాగ్రామములో విశ్వబ్రాహ్మణులున్నారు మాకులపురెడ్లు వాండ్రియిండ్లలో భోజనముచేతురుకాని వాండ్రు మాయిండ్లలోభోజనముచేయరు

ఆంధ్రభూమండలి నతిభాగ్యవంతులై
గ్రాలుచుండినయట్టి ఘనులు రెడ్లు
భూదేవగురుదేవ పూజనాపరమతిఁ
జరియించు సచ్ఛూద్రజనులు రెడ్లు
అట్టిరెడ్లకె యీమూర్ఖుఁ డపయశంబు
దెచ్చె "నగసాలియన్నంబు తిండు"రనుచు
దోమకొండఁ వసించెడి దొరలెవిన్నఁ
నేమియేం జేయుచుండిరి యీనృశంసు. 273

కం॥ వడ్రంగియుడినయన్నము ప్రదనయుతమనుచు, రెడ్లు సాపడినట్లే
వడ్రింగి యితనియూరున। బొడ్రాయిప్రతిష్ఠ సలుపఁజోలెడిఁ జూడఁగ

ఆ॥ బొడ్డురాయి నేడఁ బూజించుటది యేడ
తత్ప్రతిష్ఠ యేడ, త్వష్ట యేడ
వినవినఁ జుటెంత వింతయొకనువ్వై
స్వర్ణహారులతరపు సాక్ష్యసరణి. 275

ఆ॥ కాఁపుపెత్తనంబు గలయూర నొకవేళ
నగునుగాక యేతదాదికములు
పదుగురుండినట్టి బల్గ్రామమున మాత్ర
మిట్టిపనులుజరుగ నెప్పటికిని. 276

కం॥ పాడూరిలోన మంచపుఁగోడెటులంబోతరాజో నుగ్రామమునఁ
జేఁడుగుమూర్ఖజనుండటు। వాఁ డేపనిసేయు నెవరు వలదనువారల్

---

(1) మాయూరిలో బొడ్రాయి యను గ్రామదేవతను సుమారు 10 యేండ్లక్రిం బెజ్జంకి రామాచార్యులను విశ్వబ్రాహ్మణునిచేఁ బ్రతిష్ఠచేయఁబడినది. మూఁడేండ్లక్రిం మాసాబత్తుల సుబ్బయాచారిచేఁ బ్రతిష్ఠచేయఁబడినది (కాఁపు) మొదటిప్రతిష్ఠవల 9,10 సంవత్సరములుమాత్రమే దేవతకు మాహాత్మ్యముండును గావున రెండవప్రతిష్ఠ చేయవలసివచ్చినది. దీనఁగూడ 9యేండ్లవఱకే మహాత్మ్యముండును అంతనుఁబూర్వ మెవ ప్రతిష్ఠచేసినది నాకుఁదెలియదు. బొడ్రాయియను గ్రామదేవతకుఁ బ్రతిసంవత్సర ముత్సవము చేయఁబడుచుండును అన్నము నైవేద్యము పెట్టుచుందురు. ముత్యాలమ్మయను మరొక గ్రామదేవతకూడఁ గలదు. బెజ్జంకి రామయాచార్యులది రాజమహేంద్రవరము. నేను నాకులములోనే యున్నాను.

క॥ తిందురుస్వర్ణకృదన్నం । బందఱు రెడ్లునటంచునని ప్రథమమునన్
(1) బొందంబడెఁగాస్చేసిన। నెందుం దినుపట్లఁ జూచి యెఱుఁగనటంచున్॥

క॥ వచ్చెం దదుపరి గొల్లఁడు మెచ్చెన్ రథకారజనుల మేటులటంచున్
(2) ఇచ్చెన్ హైన్యము ద్విజులకు
హెచ్చెన్ దౌష్ట్యముమఱింత యేమని చెప్పుదున్॥ 279

క॥ తినఁడఁట వైదికగృహముల
(3) మనునఁట తిని స్వర్ణకారమందిరములనే
మును పెన్నఁడేని యిట్టివి
వినియుంటిరో లేదో వినుఁడు విశ్వజనంబుల్॥ 280

క॥ ఎఱిఁగియొ యెఱుఁగకొ యందఱు
(4) ధర మమ్మునె బ్రాహ్మణులుగఁ దలఁచిరిమును, వీ
నెఱిగొల్ల చెప్పె, నిజముగ
వర బ్రాహ్మణులనఁగ వడ్లవారే చుండి॥ 281

క॥ అనుఁ డనకుండుఁ డు మీరా
ల్జనులారా! సువర్ణకారు సద్బ్రాహ్మణుఁడం
చనె గొల్లవాఁడు, చాలును
ఘనులును బ్రాహ్మణులు నైరి కమసాలు లిఁకన్॥ 282

క॥ ప్రతివాదసారహారయ । క్షితిదేవులు గ్రామశక్తి సేవింపరటం
చతిమూర్ఖ్యంబునమరలన్ । బ్రతివాఁడునుదద్విరుద్ధ భాష లెనుడుపున్॥

---

(1) నాకులపువాండ్రు విశ్వబ్రాహ్మణులయిండ్లలో భోజనము చేయుఁగా నేను జూడలేదు.

(2) ....1911 వ సం॥ 10 వ నవంబరు ....10 వ సాక్షి...... బండారు సిద్దప్ప......గొల్ల.........తుమ్మలకుంట.

(3) మేము విశ్వబ్రాహ్మణులయిండ్లలో భోజనము చేతుము-మాకులపువాండ్రు వారియిండ్లలో భోజనము చేతురు-మేము వైదికులయిండ్లలో భోజనము చేయము-బ్రాహ్మణులు గ్రామదేవతకుబోనము పెట్టరు.

(4) (క్రాసు) విశ్వబ్రాహ్మణులు కమసాలిబత్తులు. మాగురువు విశ్వబ్రాహ్మణుఁడు-నిజమైనబ్రాహ్మణులు విశ్వబ్రాహ్మణులే-మాకుఁ బురోహితులు లేరు-పెండ్లిండ్లలో బ్రాహ్మణులు గాని విశ్వబ్రాహ్మణులు గాని మాయిండ్లలో మంత్రములు చెప్పరు.

క॥ (1)కరణాల్బోనాలిత్తురు। మఱి వైదికులీయరనెడిమాట యెయ్యది,యీ
కరణాల్బ్రాహ్మణులనియెడి। యెటు కేలేదరసిచూడహీనాత్ములకున్॥

తే॥(2) ఇంకఁ దక్కెళ్లపాటి వీరేశలింగ
మయ్య, యయగాదె, యాచార్య్య, లతనిదైన
సాక్ష్యముం జూపుచున్నాఁడ సరిగఁజూడుఁ
డార్య్యవరులార! యద్దాని నాదరమున॥ 285

క॥ ఆచార్య్యండఁటంబూతఁ। డాచార్య్యత్వంబదేరికర్హమొ యెఱుఁగం
డాచార్య్యులగీచార్య్యుల। రాచరికము వారుగూడ రద్దుపఱుపరే॥ 286

క॥ (3) ఏఁబదియఱువదివఱకు బ
రాబరిగం జేసెనంట రాఁ బ్రతిమలుగా
నీబుద్ధిమంతుఁ, డపి తా
నే బాగుగఁ బ్రాణమిచ్చి నిలిపెనఁటరే!॥ 287

తే॥ ఇల్లుగాలిచిరమ్మన్న నేగి యూరె
కాల్చివచ్చినరీతి నీకాసెయుతఁడు
విగ్రహావుఁ జేఁత తన కులవృత్తిగాఁగ
ఆప్రతిష్ఠలకును సిద్ధమయ్యెనవుర॥ 288

ఆ॥ బ్రహ్మవిష్ణుభర్గ ప్రాణప్రతిష్ఠలన్
(4) జేసెనంట యితఁడు శ్రేష్ఠుఁడగుచు
తండ్రినాఁటినుండి తనవృత్తి యదియయ్యె

---

(1) గ్రామదేవతలకు వైశ్యులును గరణములును బోనములు తెత్తురు వైదికులు బోనములు తేఁగా నేనుజూడలేదు కమసాలులుకూడ బోనములు తీసికొనిపోవుదురు నైవేద్యము మాకిచ్చిన మేముతినెదము...

(2) ...1911వ సం॥ 11వ నవంబరు...11వసాక్షి...తక్కెళ్లపాటి వీరేశలింగాచార్యులు...కొప్పెరపాడు

(3) నేను దేవాలయములు విగ్రహములు ప్రతిష్ఠలు చేయుచుందును ప్రతిష్ఠమును నేను విగ్రహములఁజేతును అది నావృత్తి నేను 50, 60 విగ్రహములను జేసి ప్రతిష్ఠజేసియుందును.

(4) మాతండ్రికూడ నీవృత్తినే యవలంబించెను మే మన్ని దేవతలను జేతుము త్రిమూర్తులఁగూడఁ బ్రతిష్ఠింతుము.

యుండెనంట యేతదుక్తి వినుఁడు॥ 289

చం॥ చెలఁగుసుగాక విగ్రహము చేసెడిపట్ల నితండు చెప్ప నీ
లలి, యది యేరువద్దనిరి, లాఘవ మంతకుమించి చెప్పఁగన్
దలఁచిన, నీతఁ డన్నిటికిఁ దానెఘనుండఁట, పెక్కులేలపీ
రిలపయి సృష్టికర్తలము నేమయటంచు వచించుచుండ్రుగా. 290

తే॥ ఆప్రతిష్ఠను దమకుండు హక్కుగూర్చి
యాతఁ డుంజూపె గార్గేయు నాగమంబె
నేను బూర్వంబె తెలిపితి దానివితము
చదువుఁ డొకమాఱు మరల వ్రాఁతలమునందె. 291

తే॥ అతఁడు గార్గేయు నాగమమును నొకాక
(2) మయమతాగమమని చెప్పె మఱియు నొకటి
ఎన్ని పేళ్లని పెట్టనిం డింతకద్ది
క్రొత్తవౌ తాటికమ్మల పొత్తమొకఁడె. 292

కం॥ వేదములఁట శాస్త్రములఁట। యాందొడ్డగు నాగమంబు, లలరెద రెన్నో
(3) వేదాల్చదివిన వారలు। రాదీ వేదంబుమాని రాట్టుల కేనిన్॥ 293

---

(1) ఆవశ్యకములగు వేదమంత్రములను బఠించుచు విగ్రహమున కుపయుక్తము లగు రూపవర్ణనలతోఁ బ్రారంభమై మంత్రసంస్కారములును బ్రతిష్ఠయును జేయుటతో సమాప్తియగును విగ్రహములు చేయుటకుఁ బూర్వము వినాయకుని మేము పూజింపవలెను. ఈవినాయకపూజ కొండవద్ద శిలానిశ్చయమునకుఁ బూర్వముకూడఁ జేయవలెను ఈనిశ్చయమైనరాతిని శిల్పాలయము (మేము పనిచేయుచోటు) లోఁ దొమ్మిదిమాసములుంచుచు అవయవము లన్నియు గర్భస్థశిశువునువలె మేము చెక్కుదుము 7వ నెలలో జీవకళాన్యాసము గావింతుము విగ్రహముపూర్తియైనపిదపఁ బ్రతిష్ఠచేయుటకుఁ బూర్వము ద్వాదశసంస్కారములు చేతుము. ద్వాదశసంస్కారములకుఁ బఠింపవలసిన వేదమంత్రములుగలవు ప్రతిష్ఠచేయు శిల్పిబ్రాహ్మణుఁడే.

(2) గార్గేయాగమ మాయమతాగమములలో నిట్లు చెప్పఁబడియున్నది

(3) ఈగ్రంథములు వేదములును ధర్మశాస్త్రములును నైయున్నవి 13వ దస్తావేజు (గార్గేయాగమము) 2వ పేజీలో ద్వాదశసంస్కారములఁగూర్చి చెప్పఁబడియున్నది మొదటి 14 పుటలలోఁ బరశివ విశ్వనిర్మయగుణమునుగూర్చి చెప్పను 2వ పుటలోఁ బ్రారంభమందు శిల్పులు ప్రతిష్ఠోత్సవము నిర్వహింపవలసినదని చెప్పఁబడియున్నది.

సుకుమారతరదేహసురుచిరామోదంబు
పద్మసౌరభలక్ష్మిఁ బరిహరింప
సముపీనవక్షోజరమణీయవిభవంబు
భద్రేభకుంభసంపద నదల్ప
మందయానవిలాసమహిమానుభావంబు
మందమరాళంబు గ్రందుకొనఁగ
ఘనతులాకోటి మణికోటి ఘటితకమ్ర
కనకకాంచీలతాలంబి ఘంటికౌఘ
కలరవమ్ములు కోయిలగములఁ బిలువ
వెలఁది యేతెంచెఁ గల్యాణవేదికలకు. 299

వ॥ అప్పుడు, 300

సీ॥ బాలాశిరోమణి ఫాలపట్టికఁ గాంచి
సగమయ్యెఁ గృశతచేఁ జంద్రరేఖ
తొయ్యలి సిద్ధంపుఁదొడల నుఁజిగిఁ గాంచి
యాకులపడియె నయ్యారె రంభ
కంజాతపత్త్రాక్షి కలికిచూపులు గాంచి
తృణధైర్యవృత్తిచేఁ దెరలె హరిణి
మోహనాంగి మనోజ్ఞమూర్తిసంపద గాంచి
యఱలేక లోలోనఁ గరఁగె హేమ
తెఱవ పదములు గాంచి రాగరసమగ్న
యయ్యెఁ బద్మిని, కొమ్మ నఖాళిఁ గాంచి
తలఁకి తావెల్లనైయుండెఁ దార, వెలఁది
ముక్కుఁ గాంచి తిలోత్తమ యుక్కడంగె. 301

చం॥ సకలజనంబు దంపతుల చారుకళావిభవంబు చూడ నం
బకయుగళంబు చాలదని భాసురవైఖరి నెన్నుచుండె, రెం
డొకటియు నాల్గునాల్గు కనులొప్పెడి వేల్పులు వేయికన్ను లం

గకములఁగల్గు ప్రౌఢ యిఁకఁ గన్నులుగావలె వేయి రెండువే
లకుటిలలీలనంచుఁ గొనియాడుచునుండిరి వారి నయ్యెడన్. 302

క॥ మధురిపుఁడొసఁగ భుజించెను
మధుపర్కము రాకుమారమన్మథుఁ, డదియే
మధుమథనకన్యకాధర
మధురసుధాపానలీలమతి యలరింపన్. 303

క॥ అంతకుమున్నె కొందఱు
కాంతలు దంపతులనడుమఁ గరకంకణముల్
కాంతగతిఁ బ్రోయఁ దెర య
త్యంతామోదానుయుక్తి నమరించిరొగిన్. 304

తే॥ సుందరీమణి నిడువాలుచూపులవుడు
తెరకు నెగఁ బ్రాకి బాపురే! యొఱపుమీఱ
వదమలామృతవాహిని కెదురులెక్క-
కొదమ బేడిసమగమీల పదవులనఁగ. 305

తే॥ అట్టియెడ రంగుబంగరు మొట్టుఁ బ్రాల
పుట్టికలు కన్యకామణి భూపమణిని
గదియఁజేసిరి కొందఱుగరిత లతుల
భూరితర హృద్యవాద్యము ల్బోరుకలఁగ. 306

క॥ తెలవత్తెరవంచిన నా
గరితమొగంబపుడు పతికిఁ గానంబడియెన్
శరదభ్రముఁ బాసి ఘన
స్ఫురణం జెన్నొందు పూర్ణసోమునిభాతిన్॥ 307

తే॥ జవ్వనికిఁ గానఁబడెఁ బతి నవ్వుమోము
గొప్పకన్నులు సీలంపుఁగప్పుగుప్పు
మొలకనూనూగుమీసము త్రిళుకుమేను
వెడఁదయురమును సింగమ్మునడఁచుకొను॥ 308

శా॥ గౌరీ వాగ్రమణీ శచీప్రముఖ రాకాచంద్రబింబాననా
స్ఫారాధారకరాగ్రపల్లవలసత్సంస్పర్శమొందించి య
ప్పౌరోహిత్యధురంధరుం డొసఁగ భూపాలుండు గావించెఁ బెం
పారన్ మంగళసూత్రబంధనము కన్యాకంఠదేశంబునన్॥ 309

చ॥ హరిహయుఁదొట్టిదిక్పతులు నప్సరస ల్మునిపుంగవు ల్మనో
హరతరలీలఁ గన్గొనఁగ నైమవలోరల నిల్పి చేతులన్
నిరుపమశుక్తిజాతములు నించినపళ్ళెములన్ వహించి హే
చ్చరికలొనర్ప గంగయును శంతనుఁడుం దలఁబ్రాలయంబునన్
శిరసులనుంచి రొండొరులు సిగ్గున నవ్వులు లోనఁగ్రమ్మఁగన్॥310

తే॥ చెలువకేశావతీర్ణవిశిష్టముక్తి
కావళిని జూడ నొప్పారె నహహా! యపుడు
లలితబాలేందురేఖ నౌదల ధరించి
యలరుచున్నట్టి సర్వమంగళ యనంగ॥ 311

మ॥ ధరణీనాయకుఁ డొప్పె మౌళివరముక్తారత్నములూని పు
ష్కరగంగాలహరీవళక్షకణరాజత్త్రీసజటామండలాం
తరసంధ్యాసమయోత్కటస్ఫుటనటత్సంరంభకేళీవిలా
సరసప్రాంచితపంచబాణహరచంచల్లీల చూపట్టఁగన్॥ 312

క॥ అంతట నెలఁతలు స్వాహా। కాంతాధిపుఁ దెచ్చి పెట్టి కాంతాపతులన్
జింతామణిపీఠంబున। సంతసమున ననుప వారు సముచితలీలన్॥ 313

తే॥ భాసురపలాశనవశమీపల్లవాగ్ర
రమ్యగోఘృతధారాపరంపరాహు
తులు హుతాశనునందుఁ బ్రస్తూయమాన
వేదవిదితక్రియారూఢి వ్రేల్చి రపుడు. 314

క॥ రాజీవపత్రలోచన। లాజలు దోయిటను జేర్ప లాలితఘనకే
లాజాలాభ్యంతరమున। రాజద్గతి వ్రేల్చి రపుడు రహిఁ గన్పట్టన్ 315

వ॥ అయ్యెడ, 316

తే॥ హోమధూమంబు పైఁగప్ప హేమగాత్ర
స్వచ్ఛశుభ్రతరచ్ఛవిగుచ్ఛరుచిర
తరశరద్ఘనమండలాంతరమునందు
మెఱయుచుండెడి లేతీఁగె మెఱపుఁబోలె॥ 317

క॥ అమరేంద్రనిభుఁడు మునమునఁ
బ్రమదంబిగురొత్తఁ బాణిపద్మము చేతన్
గమలదళేక్షణమృదుపద
కమలాగ్రంబపుడు సన్నెకలు ముట్టించెన్॥ 318

క॥ కలకలనవ్వుచు నొక్కతె
కలకంఠి నృపాలతిలక కాంతాచేలాం
చలములు ముడియొనరిచె, నొక
చెలువ కరగ్రహణలీలఁ జెలఁగం జేసెన్॥ 319

క॥ పవనాప్తునకుఁ బ్రదక్షిణ
మవిరళగతిఁ జేసి మానసార్చితలక్ష్మీ
ధవు నిష్కలుషయశోజిత
భవు ధ్రువు నుడువీథిఁ గనిరి పతియున్ సతియున్॥ 320

వ॥ తదనంతరంబ, 321

సీ॥ పరిణయాగత యమిప్రవరులైన యరుంధ
తికి వశిష్ఠునికి ధృతిని మ్రొక్కి
సకలసరిచ్ఛ్రయజనసేవ్య రత్నాక
రాధినాథునకు సాష్టాంగ మొనఁగి
ఆదిమదంపతులై యొప్పు పార్వతీ
శశిపతంసులకు హస్తములు మోడ్చి
త్రిభువననిర్మాణదీక్షాచణాధార
భాషాబ్జులకును సద్భక్తి నెరఁగి

మఱియుఁ దక్కిన దేవతామానులకును
దండములు వెట్టి తత్కర కాండజాభి
మంత్రితాక్షత లెంతయు మౌళిఁ దాల్చి
రంబుజాక్షియుఁ జంద్రవంశాధిపతియు. 32

చ॥ సురతరుసంభవంబులగు సుందరదివ్యమణీవిభూషణో
త్కరములు చారుచిత్రమృదుకాంచనవస్త్రచయంబు ప్రోల్లస
త్పరిమళభూరివస్తువులు భాసురకౌతుకమావహిల్లఁగా
హరి చదివించె దంపతుల కప్పుడు చిత్రశిఖండిపుత్రుచేఁ. 32

క॥ బలభిన్మణివరముక్తా
ఫలచింతారత్నవజ్రపట్టాంశుకము
ల్జలసిధిపతి గౌతముచే
సలలితముగ మిథునమునకుఁ జదివించెఁ దగఁ. 32

క॥ బంధుసమూహంబంతటఁ గంధరవేణికిని బతికిఁ గౌశేయస్ర
గ్బంధురమణిభూషాదులు కంధిగభీరతనొసంగెఁ గానుకలుతగఁ 32

సీ॥ శరదభ్రఘనసార చంద్రచంద్రికలతోఁ
గలకలనగు మేని కాంతిదనరి
కల్యాణసుంధాద్రికటక భాగప్రతి
ఘోషితహేషావిశేష మొసఁగ
క్షౌద్రవేయాశన గంధవాహమనఃప్ర
భాసుర వేగసంపదఁ జెలంగి
చక్రవాళావృత సర్వసర్వంసహా
చక్రవిలోలహాసంబుగలిగి
హరిహరిద్ఘోటవరహరిస్ఫురణదెగడి
హరికల్క్యవతారవిహారవేళ
తన్ను జవమునఁ బూను గాంధర్వతిలక
మల్లునకుఁ జూపి శ్రీరమావల్లభుండు॥ 32

క॥ "రజనీచరకులపావన!
నిజమీవాహావతంసనిపుణతగలభూ
భుజునకు సమస్తధాత్రీ
విజయము దుర్లభమె యాత్మ వీక్షింపంగన్॥ 327

వ॥ దీనిఁబరిగ్రహింపు" మనిపలికి॥ 328

సీ॥ మేదురద్వాదశద్వాదశాత్మాంశుభా
సురమణిశోభాభిశోభితంబు
తపనీయధారుణీధరరోహణాచల
ప్రతిమానబహులదైర్ఘ్యభాసితంబు
కలహంసనంకాశకమనీయకంఖాణ
రత్నసహస్రవిరాజితంబు
గాంగేయఘంటికాఘణఘణత్కారధ్వాణ
సంపూరితాశాంతసంచయంబు
సరసమందారమాలికాజాలకాంతి
సారభాగతపుష్పవిట్సంకులంబు
మయవినిర్మితమైన విమాన మొకటి
మాధవుఁడుచూపి కూర్మి జామాతకనియె॥ 329

సీ॥ "చిరతరఘనహిమశ్రీమీఁఁగాఁజేయు
విలసిల్లువైశాఖవేళలందు
ఉష్ణసంపదఁజేయు నుష్ణాగమముమాడ్కి
నలరారుచున్న శిశిరువందు
గగనగంగా తరంగప్రాంగణంబుల
ఖచరయానంబులఁ గలసిమెలఁగు
అశ్రాంతకేళీవిహారపరిశ్రమా
హారనిద్రాతృష్ణ లణఁగఁజేయు

అమలినై తద్విమానమాహాత్మ్యమెన్న
బహువిచిత్రంబు, పుత్త్రనూభవయు నీవు
మించి యందధిరూఢులై మెలఁగునపుడు
తేటపడఁ జేయు నన్నియుఁ దీసికొమ్ము"॥ 3[illegible]

వ॥ అనిపల్కి యమ్మహనీయదివ్యవిమానం బొసంగి॥

క॥ మందారకల్పతరుహరిచందనములతోడ జలధి జన్మించిన యీ
(నందినిధేనువు భూభృ)ద్బృందారకపతికిఁ జూపి శ్రీహరిపలికెన్॥ 3[illegible]

తే॥ "కామగామినియిది భవద్ధామసీమ
నృపతి! మదనుజ్ఞ తప్పక నిల్చి త్వత్క్ర
తూద్వరంబులు సాఫల్యమందఁ జేయు
నీప్సితార్థంబులొసఁగూర్చు నెవ్వియైన॥

వ॥ దీనిం గైకొ"మ్మనియొసంగి మఱియు విశ్వకర్మనిర్మితంబుల కలధౌతగాంగేయతల్పాసనభోజనభాజనకేళికా డోలికాపీఠికాపేటికాకరండ భృంగారుప్రముఖధామోపకరణంబులును జింతారత్నప్రవ్యా గాబ్జరాగాద్యనర్ఘ్యరత్నకీలితవలయకంకణైకా వళ్యంగుళీయకతులాకోటితాటంకకాంచీకంఠికాదివిభూషణంబులును గురంగమదకుంకుమాగురుఘనసారపటీరసముదయోదయభాస్కర ప్రముఖసమస్తనిస్తులపరిళవస్తువిస్తారంబులును శరచ్చంద్రచంద్రికాధవళచిత్రకంచుకదుకూలబరసంచయంబులును గూఁతునకొసంగి యిట్లనియె॥ 3

సీ॥ "బాలాశిరోమణి! పారిజాతావనీ
జాతంబు మదనుజ్ఞ స్వర్గభువన
మవతరించి భవద్విహారశృంగార వ
నాంతరంబునని ల్చనంతరంబు
రసరసాన్నములు వస్త్రవిభూషణాదులు
గామించునవి యెల్లఁ గలుగఁజేయు

పతికి నీ కత్యంతభావానురాగంబు
చెందించు, బడలిక ల్బేరనీదు
క్రోవి క్రొమ్మావి సంపెంగ గోగువిరులు
పూయునే ప్రొద్దు దోహదస్ఫూర్తిఁ నీవు
కదియు, తద్ద్రుమకుసుమము ల్కైశికములఁ
దాల్చి సౌఖ్యముఁ జెందుఁడీ ధవుఁడు నీవు"॥ 334

వ॥ అనిపలికి మఱియు ముద్దుపట్టికిం గొన్ని బుద్ధులు సెప్పి ప్రయాణంబు చేసి వాణీశ్వర గౌరీశ్వర సురేశ్వర రత్నాకరేశ్వర ప్రముఖుల నుచితసత్కారంబుల మన్నించి వీడ్కోలుపువాఁడై యుండ నంతఁ జతుర్ముఖ పంచముఖు లిట్లనిరి॥ 335

మ॥ "అరుదా తెల్లనిదీవి హరి ఫణిశయ్యన్ శ్రీరమాదేవితో
విరజానామతరంగిణీపటురటద్వీచీమతల్లీలల
త్సరసీజోత్పలగంధబంధురపరిశ్రాంతిన్ వినోదించుచో
వలిగాడ్పుల్వయిఁ గ్రమ్మఁ గ్రీడలొనరింపం గనుమొప్పన్ సినున్ 336

సీ॥ బాహ్యాంతరేంద్రియ పరిణామములు మాన్చి
పద్మాసనస్థితిఁ బరిఢవిల్లి
పవనుని బశ్చిమపథమున నొందించు
కుండలిశక్తి మేల్కొనఁగఁ జేసి
బలిఁ జంద్రమండల లలదఖండామృత
బిందుధారావాప్తిఁ బ్రీతినొంది
పూర్ణమౌ దృష్టిచే భ్రూమధ్యశృంగాట
కంబునఁ జిత్తంబు గదలనీక
లీలను లలాటచంద్రికాజాలమందు
సచ్చిదానందమయుఁడవై చాలనుసఁగు
నట్టి యోగీంద్రు నారాయణాఖ్యునిన్ను
బదరికావనిఁ గాంతుము భద్రమొంద॥ 337

మియనంబడు, నవస్థాత్రయము నొందుదును నవస్థాత్రయసాక్షియు నగు మహాదేవు నెవ్వఁడెఱుంగు నతం డతివర్ణాశ్రమి, వేదాంతమహావాక్య శ్రవణంబునఁ దన్ను నీశ్వరుఁగా నెఱింగిన నతివర్ణాశ్రమి, యెవ్వండైన వేదాంతంబులచేత దేహంబున మాయాకల్పితంబైన వర్ణాశ్రమధర్మం బులు బోధవ్యాపినగు నాకు లేవనియును నాదిత్యసన్నిధిలోకంబు నంబోలె మత్సన్నిధానంబున దేహేంద్రియాదులు ప్రవర్తించుననియు ను సువర్ణంబున నగ్నియోగంబునఁ గటకస్వస్తికాదులుగలిగినట్లు మా యాయోగంబున నాయందు జగంబులు దోఁచుననియును శుక్తియం దు రజతంబునుంబోలె మాయామయంబైన మహదాదిజగజ్జాలంబు నాయందుఁ గల్పితంబనియును జంతుల దేహంబునఁ బశ్వాదిశరీరంబున బ్రహ్మాదివిగ్రహంబున నన్యశరీరంబులఁ దారతమ్యంబుగా నాకాశంబు నుంబోలె సర్వసంబంధవర్జితంబై ప్రకాశించుచున్న మహాదేవుండ నే ననియును దిగ్భ్రమంబులు వాసిన దిక్కులు యథాపూర్వంబుగాఁ బ్రకా శించునట్లు విద్యాభ్రమంబుఁ బాసిన నేనకాని యన్యంబు లేదనియును స్వప్నప్రపంచంబునుబోలె జాగ్రత్ప్రపంచంబును నాయందు మాయా విజృంభితంబనియును నాత్మస్థితుండై యాత్మ నేనని నిశ్చయించుచు నాత్మదర్శనంబున వర్ణాశ్రమాచారంబులు మిథ్యలనియును దేహేంద్రి యప్రాణమనోబుద్ధ్యహంకారచిత్తంబులును వ్యోమాదిప్రపంచంబును గర్తయు భోక్తయు భోజయితయుఁగాక సచ్చిదానందబ్రహ్మంబే నేనని యును స్వానుభూతిఁ గలన నెవ్వని కెప్పుడు విశేషంబులు కలిగియుండు నాతం డతివర్ణాశ్రమియనంబడు, జలచలనంబు సూర్యునియం దారో పించిన ట్లహంకారగత సంసారం బారోపితంబయ్యె, నన్యగతంబులైన వర్ణాశ్రమాచారంబు లాత్మయందు భ్రాంతిచే నారోపితంబు, లయ్యా త్మకు విధినిషేధవర్జానర్జంబులు లేవు, నిశ్చయజ్ఞానంబున సిదృశులైన యాత్మవిజ్ఞానుల మాయామోహితు లెఱుంగలే, రయ్యాత్మవిదులకు స్వాభావికమైన యానిష్ఠను మాంసచక్షువులైన మనుజు లెఱుంగలేరు, ఆత్మవేది జనులు నిద్రించినచోఁ బ్రబుద్ధుండును నాప్రబుద్ధతయందు

నిద్రితుండును నగు, నిర్ద్వంద్వ నిర్వికార నిరంజన నిత్యశుద్ధ నిరా
భాస చిన్మాత్ర పరామృతస్వరూపంబైన బ్రహ్మంబును వేదాంతంబుల
చే నెఱింగి స్వానుభవంబున నిశ్చయించునతం డతివర్ణాశ్రమి, యతం
డె పరమగురుండును వేదవిత్తముండును మోచకుండును మోచకప్ర
దుండును సర్వకారణుండును సత్యచిద్ఘనుండును భుక్తిముక్తిదుండును
సర్వదుండును నగు, నిది పురుషార్థంబును వేదాంతసిద్ధంబును, నీచేతఁ
బ్రార్థితుండనై సకలదేవమునిగణమనుష్యులకు సాక్షాన్మోక్షసిద్ధికై
వచించితి"ననిన విని "జగన్మయుండైనవిష్ణుండు పరమాత్ముండైనశివుని
పాదంబులు శిరంబున నిలిపి భూమియందుఁ బ్రణతుండై వేదార్థంబైన
బ్రహ్మవిజ్ఞానం బెఱింగి వివశుండును గద్గదస్వరుండును నానందాశ్రు
కలితనేత్రుండును నై శివప్రసాదంబునఁ గృతార్థుండయ్యె, మీరును
శ్రద్ధచేత నివ్విధంబున మోచకప్రదు నెఱింగి తదీయసేవ సేయవలయు,
నీయర్థంబులు గురునియందును శివునియందును శ్రద్ధాభక్తులుగలవాని
కేఁ బ్రకాశించు" నని చెప్పె, నట్లు రమేశ్వరున కుమేశ్వరుం డిట్లనియె॥

* జ్ఞానానుత్పత్తికథనము *

తే॥ "ఇంక మీఁదటవచియింతు నిందిరేశ!
జ్ఞాన ముదయింప(నీయ)నికారణంబు
లవి యెఱుంగుచు వానిని నరసి విడువ
జ్ఞాన ముదయించుఁగావునఁ బూని వినుము॥ 103

వ॥ శివద్రోహంబును శివభక్తాపకారంబును శివజ్ఞానదూషణంబును
త్రిపుండ్రోద్ధూళనద్వేషంబును దదనుష్ఠానవర్జనంబును రుద్రాక్షధారణా
భావంబును నీకును బ్రహ్మకును మీభక్తులకును ద్వేషంబు సేయుటయు
మీధనంబు లపహరించుటయు నిత్యమాతృరక్షణాభావంబును దద్ద్రో
హంబును దత్సంతాపకారిత్వంబును వేదవేదాంతవిద్వేషంబును దద
ధ్యయనవర్జనంబును శ్రోత్రియాపరాధంబును వేదాంగస్మృతిపురాణభా
రతవిద్వేషంబును వీనిపఠించువారలతోడి ద్వేషంబును వీరి యర్థహా

రణాపరాధంబును వామపాశుపతశ్రౌతపాంచరాత్రాశ్రయత్వంబును శిష్టజనంబులతో దురాలాపంబులుపలుకుటయుఁ దత్సంగరాహిత్యంబును మద్భక్తియం దనిష్టంబును దుర్వృత్తిజనసంసర్గపోషణదుర్వృత్తిత్వంబులును బ్రాణిసంచారమార్గనిరోధనబంధనకంటకనిక్షేపాదులును గోరక్షణాభావంబును గోహింసయు గోప్రచారభూమిబాధయు వృష్టివాతాతపక్లిన్నజనంబులు గృహాగతులైన వారల రక్షింపక వర్జించుటయు వాపీకూపతటాకాదిబాధయుఁ దజ్జలదూషణంబును వ్యాఘ్రచోరాదిభీతజనంబుల రక్షింపమియు సాధుభయకారిత్వంబును వశ్యాకర్షణవిద్వేషస్తంభోచ్చాటనాభిచారాభిరతియును నక్షద్యూతనృత్యగీతవినోదంబును నపశబ్దప్రయోగాభక్ష్యభక్షణంబులును బరస్త్రీదర్శన పరస్త్రీగమనాభిలాషంబులును బరస్త్రీగమనంబును స్వస్త్రీలయందు దర్శనవర్జనద్వేషబాధాదు లొనర్చుటయును గురునకిష్టంబుఁ జేయమియు ననిష్టంబు సేయుటయు సేవ సేయమియును నీశ్వరగురుదేవజ్ఞానస్వగురుసంతానంబులయందు భక్తిలేమియు స్వగురుమూర్తికి మహాభక్తిచే దేహంబు నివేదింపమియు నన్యులకు నివేదించుటయు నాచార్యునియందనీశ్వరభావంబును దన్నిందాశ్రవణ తదుపేక్షా తద్వివాద తదుక్తవిస్మృతులును నన్యాచార్యునియందు బాలబుద్ధియు నరబుద్ధియు నశిష్టబుద్ధియు నివి మొదలైన దుర్గుణంబులు జ్ఞానంబు జనింపనీయ"వని శివుండు విష్ణునకుం జెప్పినట్లు సూతుండు మహర్షులకుం జెప్పి మఱియు నిట్లనియె. 104

క౦॥ "హరుఁడిట్లు చెప్పఁ గేశవుఁ । డురుభక్తి నమస్కరించె, నొప్పగ మీరల్
పరులకుఁ దెల్పుచు వినిని । బరివర్జింపంగవలయుఁ బ్రజ్ఞాస్పదులై॥ 105

* గురూపసదనశుశ్రూషణమహిమ *

తే॥ "ఇంకవివరింతునీకు నే నిందిరేశ!
బ్రహ్మవేత్తలశుశ్రూషఁ బరఁగుఫలము
మున్ను శశివర్ణుఁడను విప్రముఖ్యుఁ డొకఁడు
పాకయజ్ఞాఖ్యపుత్రుండు పాపి గలఁడు॥ 106

చం॥ అతఁడు తమోభిభూతకలుషాత్మకుఁ డాగమధర్మదేవతా
హితమతి సర్వభూతతతిహింసకుఁ డల్పుఁడు శంభునిందకుం
డతులవిషాగ్నిసంఘపితృహంతయు గోఘ్నుఁడు మాతృహంతయున్
సతతకృతఘ్ననాస్తికవిచారుఁడు జ్ఞానవిదూరుఁ డెంతయున్॥ 107

క॥ చండాలకామినీపతి । చండుఁడు క్షేత్రాపహారి సాహసి గర్వో
ద్దండుఁడు మధుమాంసాశియు । ఖండోద్ధతిధరణిఁ దిరుగుఁ గష్టాత్ముఁడై

తే॥ అతనిపితరులు బ్రహ్మలోకాధివాసు
లమరలోకస్థులందఱు నయ్యఘమునకలన
నిరయమునఁ గూలి, రాతంబు నిష్ఠురాను
యగ్రహాపిశాచపీడితుండయ్యె నంత॥ 109

తే॥ అతనిజనకుండు పాకయజ్ఞాఖ్యుఁ డీశ
భక్తుఁ డింతయు విని దుఃఖపరతనొంది
యార్తుఁడై యుండె, దేవభక్తాఖ్యుఁ డఖిల
వేది యాతనికిట్లని సాదరమున॥ 110

సీ॥ " విను పాకయజ్ఞ! నీవును శివప్రియుఁడవు
శ్రేయస్సుహేతువుఁ జెప్పవాఁడ
పదియాఱుక్రోసు లేర్పడ నిడువామఁ దా
నంతెవెడల్పునై యతిశయిల్లు
గోపర్వతంబనా దీపించుస్థల, మందు
శక్తి యుమాదేవి చంద్రమకుటు
నారాధనము చేసి యాత్మాఖ్య నద్దేవు
శక్తీశ్వరుండను సంజ్ఞ చేసె
అట్టిదేవుని బ్రహ్మ దా నధికభక్తి
సేవగావించి తత్కృపఁ జేసి సృష్టి
శక్తిఁ గాంచె, మహేంద్రుఁ డాశర్వుఁ గొల్చి
యఖిలగీర్వాణకోటికి నధిపుఁడయ్యె॥ 111

క॥ సురగురుఁడీశభక్తీశ్వరు। పరభక్తిభజించి దేవవర్గంబునకున్
గురుఁడుపురోహితుఁడయ్యెను। సురవైరిగురుఁడునిచటశుక్రుఁడుభక్తి।

తే॥ ఆర్ద్రి నైరృతితారకయందు నిందు
ధరుని శక్తీశుఁ బూజించి దనుజతతికి
ధరఁ బురోహితుఁడయ్యె, నాస్థలమునందుఁ
జేయుసత్కర్మవితతులు చేర్చు ముక్తి॥

శా॥ అచ్చోఁ బర్వములందుఁ బుణ్యతిథులం దాశక్తినాథాఖ్యుఁ ద
నిచ్చం జూచి నమస్కరించి ధన మయ్యాశానభక్తాళికిన్
మెచ్చుల్ పుట్టనొసంగఁ గల్గు సుఖముల్ మేలౌ జయంబబ్బెడిన్
వచ్చున్ మోక్షము శంభుసత్కరుణ సుర్వారప్రభావోన్నతిన్॥

సీ॥ అచ్చటశక్తీశు నమదినంబునుజూచి
శివయోగివితతికి శిష్టభక్తి
సంకల్పపూర్వకసరణిఁ బ్రస్థాపైన
ముష్టిమాత్రంబైన ముదముగఁదురఁ
దండులం(బులొసంగు) ధన్యాత్ములకు ముక్తి
గల్గు, నచ్చటను దుష్కర్ములైనఁ
గాయంబువిడనాడి కాంతురుమోక్షంబు
నద్దేవుకరుణచే ననఘచరిత!
అచటఁ గలఁడు మహాయోగి యఖిలవేది
ఘనమహాకారుణికనామకలితుఁ డొక్క
ముని సదానందుఁడచటికిఁజని సుభక్తిఁ
బుత్రుతోఁగూడి శుశ్రూష పూనవలుపు,,॥

కం॥ అనియిట్లుదేవభక్తుఁడు। వినిపించినరీతిఁ బుత్రు వేకొని భక్తిన్
జని కనుగొని గోపర్వత।ముపశక్తీశ్వరుని శివుని మోచకు నభవు

కం॥ సేవించి పాకయజ్ఞుఁడు।దేవునకున్ నూటయెనిమిదిప్రదక్షిణముల్
గావించి తత్కృపోన్నతిఁ।గోవిదు సర్వజ్ఞు లోకగురు సన్మునిన్

క॥ అతివర్ణాశ్రమి ధీరుని సతతమహానందమూర్తి సంయమి నటుఁ దా
నతిదూరంబునఁగని బహు నతులొనరింపుచును భక్తి నమ్రుండగుచున్

వ॥ తన తనయువర్తనం బెఱింగించిన మహాయోగియగు నమ్మ
హాకారుణికుం డప్పాపాత్ముండగు శశివర్ణుని స్వాత్మానందానుసంధాన
ప్రమోదంబున విలోకించిన బ్రహ్మవిద్యాబలంబున నతని శిష్యుంగాఁ
బరిగ్రహించె, తదవలోకనమాత్రంబున నతని పాపంబులుకొన్ని ప్రగతం
బులగుటయు విగతరోగుండై దినదినంబును దృణకాష్ఠజలమూలఫలం
బులు గురుని కర్పింపుచుఁ దద్గోరక్షణంబునుం జేయుచుండ బహుపా
పంబులు నశించిన నంత నమ్మహాత్మునకు గాత్రశుశ్రూష చేయుచుం
బాదమర్దన తైలాభ్యంగ వస్త్రశోధనాదికృత్యంబు లొనర్చుట మహా
పాపంబులు నశించిన నంత నమ్మహాయోగి ప్రసన్నుండై స్వభుక్తశే
షం బొసంగినఁ దద్భుక్తశేషామృతపానశాంతసర్వాఘతాపుండై య
త్యాదరంబున శుశ్రూషణంబు సేయుచుం బ్రణష్టపాపుండును బరిశుద్ధ
చిత్తుం(డును న)గు నా శశివర్ణునియం దత్యంతప్రసన్నుండై యమ్మహా
త్ముండు,

సీ॥ శరదిందుచంద్రికాసమపాండురవిభూతి
తనువున నలఁది యత్యంతకరుణ
వేదాంతవిజ్ఞానవేద్యార్థమాతని
కుపదేశమిచ్చె సద్భక్తికలిమి
నిచ్చునంతనతండు నెంతయు మత్కృప
నపరోక్షవిజ్ఞానమంది నన్నుఁ
దన్నుఁగాఁజూచి తద్వైక్యతగాంచెను
దజ్జనకుఁడు తద్గతులవలన
వినియు మత్కృప శివయోగవిదుని సేవఁ
జేసి విద్యనుగని ముక్తిఁజేరె వేగ
వారిపితరులు స్వర్లోకవాసులైరి
పూతమయ్యెఁ గులము, భువి పుణ్యమయ్యె.

తే॥ వానిచేతను భోగింపఁబడినయట్టి
కులట చాండాలి యప్సరోలలన యగుచు
నతనివిద్యాబలంబుచే నమరలోక
నిలయమై యుండె నానందకలితయగుచు॥

తే॥ ఇంక నేమని చెప్పుదు నిందిరేశ!
బ్రహ్మవిదుఁడైనగురునకు భక్తియుక్తి
నంగశుశ్రూష చేసినయట్టిమహిమ
యిట్టిదయ్యెను, గురుసేవ యెంత ఘనము.

సీ॥ వినుము సుభగాఖ్యకామిని వేశ్య పాపాత్మ
పతులను జంపి తద్వితతధనము
(లెల్లను) గైకొని తల్లిని బుత్రుని
దాసదాసీబంధుతతుల సుఖము
నొందించి తా సుఖమొందియుండఁ బిశాచ
రోగాదిబాధలు భోగమెడలఁ
జేసి బాధింపఁగా దాసవర్గముఁగూడి
బహుకష్టదశనొంది యహము రాత్రి
నిద్ర లేక తపింపఁ దన్నిలయమునకు
నొక్కనాఁ డొక్క శివయోగి యుర్విఁదిరుగు
చుండి యాకలిగొని రాఁగ నువిద గాంచి
పూర్వభవకోటిసంచితపుణ్యగరిమ॥ 123

తే॥ బ్రహ్మవిదుఁడైన యమ్మహాప్రాజ్ఞునకును
గుతుక మొదవంగ దండవన్నతులొనర్చి
యులరఁ బూజించి తత్పాదజలము ద్రావఁ
బాసె రోగపిశాచాదిబాధ యపుడె॥ 124

ఉ॥ అంతట విస్మయంబొదవ నాసతి యాపరమార్థవేదినిన్
శాంతుని భక్ష్యభోజ్యములఁ జందనకుంకుమపుష్పమాలికా

త్యంతమనోజ్ఞవస్త్రములఁ దద్దయుఁ బూజయొనర్చి వేడ్కఁ దా
త్రాప్రాంతమునందునిల్చి భయభక్తులతో నుతిసేసి యిట్లనున్॥ 125

ఉ॥ "తావకదర్శనంబునఁ గృతార్థతగంటి నరోగనైతి సౌ
ఖ్యావహమయ్యె మేను మరణావధి నన్ను క్షమింపుమింక నీ
సేవయొనర్తు నిచ్చట వసింపఁగదే" యనివేఁడ సత్తప
శ్రీవెలయం బురాకృతవిశేషగతిన్ నివసించె నచ్చటన్॥ 125

చ॥ అదియును వత్సరత్రయము నాత్మధనాదులఁ బూజచేసె న
మ్ముదమున, నంత నమ్మునిసుబోధితుఁడై పరముక్తిఁ జేరె న
మ్మదవతి, మాతృపుత్రసుతబంధుసమూహము స్వర్గలోకమున్
గదిసె, ననేకులీకరణిఁ గాంచిరి మోక్షము తద్జ్ఞసేవలన్॥ 126

తే॥ ఎచటవిజ్ఞానివసియించు నచట నేను
నిల్తు దూరంబుఁజనినైన, నెమ్మి నమ్మ
హాత్ము మాహేశ్వరుని బూని యధికభక్తి
సేవ సేయంగవలయు విశిష్టమతికి॥ 126

సీ॥ నిమిషమాత్రంబైన నిమిషార్ధమైనను
జ్ఞాని యెచ్చోనుండుఁ బూని యచట
సర్వతీర్థములుండు, సంశయంబులు లేవు
జ్ఞానికి ప్రియుఁడైన శార్జ్ఞి! నాకు
నప్రియుండగు వాఁడు, నంబికాదేవికిఁ
బ్రియుఁడౌను మజ్ఞాని నయవిధిజ్ఞ!
సర్వంబునకు వెలి(సర్వాలు, జ్ఞాని మ
దాత్మయౌ,)యతనికి నాకు భేద

మొగవచించునతండెపో మూఢుఁ డెందు
గురుముఖంబున శాస్త్రముల్ కోరి చదివి
జ్ఞానమొదవనిల్పి జ్ఞాని శాస్త్రాళివిడచు
పుడమి ధాన్యంబుగొని తుషవిడుచురీతి॥ 128

బాల్యవివాహము లారంభించి శాస్త్రబద్ధులు గావున స్మృతులలోఁ గొన్ని మార్పులు జేసికొనియున్నవారు" అని వ్రాసియున్నారు. ఇందు మనసోదరులు "చెఱఁబట్టి బలవంతమునఁ బైశాచవివాహములు" అనివ్రాసియున్నారు. "చెఱఁబట్టి బలవంతమున" అనుపదములు రాక్షసవివాహమును స్ఫురింపఁజేయుచున్నవి. "పైశాచవివాహములు ప్రారంభమైనపుడు" అని వ్రాసెదరు. దీనివలనఁ బైశాచవివాహములుజరిగినట్లు కనుపడుచున్నవి. ఇందు రెండును (రాక్షసపైశాచములు) జరిగినవా? యొకటిజరిగినదా? రెండును జరిగినవనుయెడల మనమూర్తిగారికి ముందువ్రాసినవా రందఱును బలాత్కార (రాక్షస) వివాహములె జరిగినవని వ్రాసియున్నారు. కాని పైశాచవివాహములసంగతి చెప్పలేదు ఒకటియెజరిగిన దనుయెడల నాయొకటి బలాత్కారవివాహమా? పైశాచవివాహమా? ఆరెండును గలిసి యొకటియేయుండునా? అదితప్పు. బలాత్కారవివాహము రాక్షసవివాహలక్షణము. చూడుఁడు. "ప్రసహ్యహరణాద్రాక్షసః" అని బోధాయనుఁడును. "హత్వా ఛిత్వా చ భిత్వా చ క్రోశంతీం రుదతీం గృహాత్, ప్రసహ్య కన్యాహరణం రాక్షసోవిధిరుచ్యతే" అని మనువును వ్రాసియున్నాఁడు. వీనియర్థమేమనఁగా, చెఱఁబట్టుచుండెడికన్యను బలాత్కారముగాఁ బట్టుకొని దాని నింటనుండి వెడలించుకొనిపోవుచు దానిబంధువులను, ప్రహరించియుఁ జంపియుఁ జీల్చియుఁ బిదప నెవఁడు వివాహముచేసికొనుచున్నాఁడో యావివాహము రాక్షసవివాహమని చెప్పఁబడుచున్నది. దీనింబట్టి బలాత్కారము రాక్షసవివాహలక్షణమని తెలియవచ్చినది. దీనివలనఁ జెఱఁబట్టి బలవంతమునఁ బైశాచవివాహములు" అనివ్రాయుట శాస్త్రవిరుద్ధము బలవంతము పైశాచవివాహలక్షణముకూడ నగునందురా? అదితప్పు. "సుప్తాం మత్తాం ప్రమత్తాంవోపయచ్ఛేదితిపైశాచః" అనిబోధాయనుఁడును "సుప్తాం మత్తాం ప్రమత్తాంవా రహోయత్రోపగచ్ఛతి. సపాపిష్ఠో వివాహానాం పైశాచశ్చాష్టమోధమః" నిదురించుచున్నదానిని మద్యపానముచే మత్తెక్కినదానిని శీలసంరక్షణలేనిదానిని (కైపుచేవస్త్రాదికముపోయినసంగతి తెలియనిదానిని) విజనప్రదేశమందు సంగమముచేయుట నీచమైన పైశాచవివాహమని మనువును జెప్పియున్నాఁడు. దీనివలన బలాత్కారము పైశాచవివాహలక్షణముగాఁ జెప్పఁబడలేదని తెలియవచ్చినది. ఇట్లుండఁగా మన నారాయణమూర్తిగారు శాస్త్రములందు వివాహలక్షణము లెట్లుచెప్పఁబడినవో తెలిసికొనకయే రజస్వలావివాహముల నిషేధించు తమ ప్రతివాదులను నిష్కారణముగా నీచాతినీచములగు దూషణములఁ గావించుచు సర్వధర్మములనెల్ల మేమే యెఱుంగుదుమని డంబములు గొట్టుకొనుచు ధర్మోపదేశములను స్వముఖముననేకాక పత్రికాముఖమునఁగూడ బోధింపవచ్చుట మిక్కిలి శోచనీయముగానున్నది.

మానవసేవ సంపుటము 5 సంచిక 2 లో కవిరాజబిరుదాంకితులగు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు "రజస్వలానంతరవివాహవిషయము", రాజమహేంద్రవరము తహసీల్దారుగారి సర్క్యులర్కు జవాబు", అను పేర మనహిందూదేశమున బ్రాహ్మణులు వైశ్యులు మొదలగుకుటుంబములయందును, బాలికలకు యుక్తవయస్సువచ్చిన వెనుకనే వివాహములు (రజస్వలానంతర వివాహములు) చేయుటయాచారమైయున్నట్లు కొన్నిగ్రంథములవలనఁ దెలియవచ్చుచున్నను నిటీవల సుమారు 2000 వేల సంవత్సరములక్రిందట మ్లేచ్ఛపరిపాలనమువచ్చి వారిప్రభుత్వము కొనసాఁగునప్పుడు వాండ్రవలనఁ బెండ్లికాని బ్రాహ్మణాదికన్యలకుఁగలుగునట్టి బలాత్కారవివాహములకుఁ దాళఁజాలక "అష్టవర్షాభవేద్గౌరీ నవవర్షాతురోహిణీ, దశవర్షాభవేత్కన్యా అతఊర్ధ్వంరజస్వలా" యని నియమముచేసికొని నాఁటనుండియు రజస్వలానంతరవివాహముల నుల్లంఘించి తమకన్యలకుఁ బదిసంవత్సరములవయస్సువచ్చుటకుఁ బూర్వమే, వివాహమును జేసి మ్లేచ్ఛాదిబాధలనుండి తొలఁగుచువచ్చిరి. అదియేయిప్పటికి నీదేశమందు సదాచారమై విరాజిల్లుచున్నది" అని ప్రవచించియున్నారు. పై మూర్తిగారు మన కన్యలను బలాత్కరించినవారిని మతాంతరులని మాసిపెట్టఁగాఁ గ్రిందిమూర్తిగారు వారిని మ్లేచ్ఛులని బైటఁబడవేసినారు. ఈకవిరాజుగారి వ్రాఁతవలనఁగల్పనాకథయగు మహమ్మదీయబలాత్కారము వేదప్రమాణమునుమించినట్లు గోచరించినదికదా. పరభాషాపండితులేకాక సంస్కృతాంధ్రపండితులమనుకొనువారుకూడ నిట్టికల్పనాకథలను నిశ్చయముగా జరిగినకథలనుగా వ్రాయుటచే నీకథ సత్యమా? యసత్యమా? యిది జరుగఁదగినదా? తగనిదా? యనువిషయములను బాగుగఁ జర్చింప వలసియున్నది. కామాంధులగు మహమ్మదీయయౌవనవంతులు హైందవకన్యలను జెఱఁగొనిపోవునపుడు మున్ను వారికి వివాహమైనదా లేదా యని శాంతముతో విచారించి వివాహమైనకన్యలను విడిచి యవివాహితలను బలాత్కారమునఁ గొనిపోయి వివాహమాడెడివారనికదా మనసోదరులు సెలవిచ్చియున్నారు. వారు పరనారీసోదరులనఁదగియున్న యిప్పటిమహమ్మదీయసోదరులుకారు. అట్టివారైన బరమతకన్యలఁ జెఱఁబట్టుదురా? చెఱఁబట్టరు. అప్పటిమహమ్మదీయులైనను నిప్పటి మహమ్మదీయులైనను మహమ్మదీయులేకాదు హిందువులైనను హిందూమహర్షులైనంగూడ మంచిపడుచుతనములోనున్నకాంతలనుగని కామాయత్తులగుదురేని వారికి యుక్తాయుక్తవివేక మిన్నటికిని నుండనేరదు. ఇఁక మహమ్మదీయయౌవనవంతులకుఁ బడుచుకన్యలనుగనినపుడుయుక్తాయుక్తవివేక ముండదని చెప్పుట స్వభావోక్తియేకాని యతిశయోక్తిగానేరదు. మన

పురాణములందు విశ్వామిత్రపరాశరాదిమహర్షులు కాంతలనుగని కామపీడితులై సమయాసమయవిచారమునుగూడ విడిచి దివాసంగమాది శాస్త్రాచారవిరుద్ధకార్యములను గావించినట్లు తెలుపఁబడియుండలేదా? కావుననే కవికులసార్వభౌముఁడగు కాళిదాసమహాకవి మేఘసందేశమహాకావ్యమున సర్గ1 శ్లోకము 6 "ధూమజ్యోతిస్సలిల... ....కామార్తాహి ప్రకృతికృపణాశ్చేతనాచేతనేషు" కామార్తులు చేతనాచేతనములవిషయమై స్వభావముచేతనే దీనులుకదా" అని వ్రాసియున్నాఁడు. ఇందును గూర్చి వ్యాఖ్యాతృశిరోమణులగు మల్లినాథసూరిగారు "కామార్తాః చేతనాచేతనేషు విషయే ప్రకృతికృపణాః స్వభావదీనాహి" అనువాక్యముతో మేమిదివరకుఁజెప్పినయర్థమునే చెప్పి యటుపైఁ దమయభిప్రాయము నీక్రిందివిధమున నిచ్చియున్నారు. "కామాంధానాం యుక్తాయుక్తవివేకశూన్యత్వాదచేతనయాచ్ఞా నవిరుధ్యతే" కామాంధులు యుక్తాయుక్తవివేకశూన్యులు కానఁ బ్రాణములేని మేఘమును యక్షుఁడు యాచించుట విరుద్ధముకాదు. మఱియు నిట్లే షేక్సుఫియరుమహాకవి "Love is blind" యని చెప్పియున్నాఁడు. కామాంధులకిది ప్రాణమున్న జంతువు ఇది ప్రాణములేని వస్తువు అనుజ్ఞానముండదని దీనియర్థము. పెద్దలిట్లు చెప్పుచుండఁగా మన సంఘసంస్కారప్రియసోదరులు బలాత్కారముగాఁ గన్యలను జెఱఁగొనిపోయి వివాహమాడవలెనని వచ్చిన మహమ్మదీయయౌవనవంతులు తాముబలాత్కరింపఁబోవుచున్న పడుచులు వివాహితలా? కారా? యని విచారింపఁగలిగిరని యెట్లుతలంచిరి? వాదము నిమిత్తము విచారించిరని కొంచెముకాలము తలంచుదము. అట్లువిచారించిరని యేగ్రంథమందుఁ జూపించిరి? అదియెవ్వరును మెచ్చునదిగానరాదు. పోనిండు. మహమ్మదీయులు మననారీమణులలో నిదివివాహిత యిదియవివాహిత, యని తెలిసికొనుటకు బాహ్యచిహ్నమేమికలదు? ఆంగ్లేయస్త్రీలలో వివాహితలు తమకురులను ముడివేసికొనుటయు నవివాహితలు కురులు జాఱవిడుచుటయు నాచారముకలదు. అదిమన స్త్రీసంఘమున లేదుకదా. మనలో వివాహితను దెలిసికొనుటకు మంగళసూత్ర మొకటియే యాధారము కనుపడుచున్నది. అవివాహితలకదియుండదు. ఆ మంగళసూత్రమైనను వెలుపలధరింపఁబడునదికాదు. గళమున భూషణములనడుమఁ దాల్పఁబడుచున్నది. అంతియగాక యాచోటు పయ్యెదతోఁ జాలభాగము మూయఁబడియుండును. ఉత్తరదేశపునారీమణులు ముసుగుఁగూడ వేసికొనెడియాచారముకలదుకదా. అపుడు మహమ్మదీయులు మనకాంతలలో నిదివివాహిత, యిదియవివాహితయని యెట్లుగుర్తించిరి? గుర్తించిరనుటకు మనసోదరులకేదియు నాధారముకానరాదు. అపుడు వారు మనకుసమాధాన మిట్లు చెప్పవలయును. అదేమన! అప్పటికి తురకలు మనయువతులకడకువచ్చి

ముందు మునుకే త్రివేని పదపడి పయ్యెదను బడఁద్రోసి యావల నలంకారముల నావలను నీవలనుఁ దొలఁగఁద్రోసి మిమును సూత్రముగ వచ్చిన మిడుకుచు నాపదఁతిని విడుతురనియు లేకున్న నాకన్నె మిన్నను గొనిపోయి పరిణయమయ్యెదరనియు సెలవీయవలెను. ఇదిజరుగునా? జరుగునని వివేకులు విశ్వసింపఁదగునా? ఏమి! యామహమ్మదీయు కామాంధుల వేదధర్మనిష్ఠ! వారు కామముచేఁ గనుఁగానకపోయినను దమ వేదశాస్త్ర విహితధర్మ(వివాహితనువదలిపెట్టుట, అవివాహితను బట్టుకొనుటయును న)నుష్ఠానము నందు మనసంస్కారసోదరులకంటె నెంతేని భక్తిశ్రద్ధలు కలిగియున్నారని చెప్పక నవలసివచ్చుచున్నది. ఈమాటలకేమి, ముందుకథను విమర్శించుకొందము మనదేశమున బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రాదులను నాలుగుజాతులవారు కలరు. మహమ్మదీయులు నాలుగు జాతుల కన్యలను జేఁకొనిరా? అందుఁ గొన్ని జాతులకన్యలను మాత్రమే చేఁకొనిరా? నాలుగుజాతులకన్యలను జేఁకొనిరందురా? అటులేని మహమ్మదీయులధాటికి నాలుగుజాతులవారు వెఱచి రజస్వలావివాహముల మాని బాల్యవివాహములను బ్రారంభించి తదనుకూలములుగ స్మృతులందు నాలుగుజాతులకన్యలకును బాల్యవివాహము లుచితములనియు రజస్వలావివాహములు నిషిద్ధములనియు మార్పుఁజేసియుండిరని చెప్పవలయునుగదా. చెప్పవలయును. అటులేనిమనశాస్త్రాచారములు వీరివాదముల నిర్మూలమును జేయుచున్నవి. అదెట్లన? పరాశరస్మృతియందు “మాతాచైవ పితాచైవ జ్యేష్ఠభ్రాతా తథైవచ, త్రయస్తే నరకం యాంతి దృష్ట్వా కన్యాం రజస్వలాం॥ యస్తాం సముద్వహేత్కన్యాం బ్రాహ్మణో మదమోహితః, అసంభాష్యో హ్యపాంక్తేయః సవిప్రో వృషలీపతిః అని వ్రాయఁబడియున్నది. దీనింబట్టి రజస్వలయైయున్న కన్యను బ్రాహ్మణుఁడు మాత్రమే చేసికొనఁగూడదనియు మదమోహితుఁడై యెవఁడైనఁ జేసికొనినయెడల వాఁడసంభాష్యుఁడును, నపాంక్తేయుఁడునునగుననియు దెలిపియున్నాఁడుకాని నాలుగుజాతులలోను రజస్వలలైయున్న కన్యలను వివాహమాడిన నాలుగుజాతులపురుషులు నపాంక్తేయులు నసంభాష్యులు నగుదురని వ్రాసియుండలేదు. దీనితో మనసోదరులవాదము సగము నశించినది. మనుస్మృతి, అధ్యాయము 3 శ్లోకము 26 “గాంధర్వో రాక్షసశ్చైవ ధర్మ్యౌ క్షత్రస్య తౌ స్మృతౌ॥ యనియు వేదవ్యాసస్మృతి, అధ్యాయము 4 శ్లోకము 4 “గాంధర్వో రాక్షసశ్చైవ క్షత్రియస్యతు శస్యతే॥ అనియు బోధాయనస్మృతి, అధ్యాయము 11, సూత్రము 13 “అత్రాపి షష్ఠసప్తమే క్షత్రధర్మానుగతే” అనియుఁ జెప్పియున్నవి. వీనింబట్టి క్షత్రియులకు గాంధర్వరాక్షస (రజస్వలయైనతరువాతకాఁదగిన) వివాహములు ప్రశస్తములని తెలి

యవచ్చినది. ఇప్పటికిని వారియందు రజస్వలావివాహాచారము కలదనియు బ్రాహ్మణులలోమాత్రమే లేదనియు మనసంస్కారసోదరులే యంగీకరించియున్నారు. దీనింబట్టి మహమ్మదీయుల బలాత్కారమునకు భయపడి మనపూర్వులు నాలుగుజాతులకన్యలకు రజస్వలావివాహములమాని బాల్యవివాహములుచేయుట ప్రారంభించి ధర్మశాస్త్రములలో నాలుగుజాతులకన్యలకు రజస్వలావివాహములు నిషిద్ధములనియు బాల్యవివాహములుచితములనియు వ్రాసిరనువాదము పూర్ణముగ నిర్మూలమైనది.

ఇంతవఱకు మీరుచెప్పినదానింబట్టి బ్రాహ్మణక్షత్రియులు వివాహముచేసికొనవలసినవిధము తెలియవచ్చినది. కాని వైశ్యశూద్రు లెట్లువివాహమును గావించుకొనవలసినదియుం దెలియలేదని కొందఱడుగవచ్చును. సమాధానమువినుండు, ఇపుడు బ్రాహ్మణవైశ్యులు దశరథపుత్రులలో రామలక్ష్మణులవలె నొకటిగానుండి బాల్యవివాహములను క్షత్రియశూద్రులు భరతశత్రుఘ్నులవలె నొకటిగానుండి గౌణముగా రజస్వలావివాహములను గావించుకొనుచున్నారని యెఱుంగుదురుగాక.—

ఇంతవఱకు విన్నవించినదానివలన హిందువులందఱు మహమ్మదీయులదాడికి వెఱచి బాల్యవివాహములం దెచ్చిపెట్టుకొనిరన్నమాట తప్పని ధ్రువపడినది. ఇఁక మనసోదరులు, మహమ్మదీయులు బ్రాహ్మణవైశ్యకన్యలనే చెఱఁగొనిపోవుటచేత వారిబిడ్డలకు మాత్రమే బాల్యవివాహములనాచరించి శాస్త్రములందును నవి యుచితములని వ్రాసికొని బ్రాహ్మణులకు రజస్వలావివాహములు నిషిద్ధములని లిఖించినట్లు చెప్పవలెను. ఇదియు నిరాధారముగానే యున్నది. ఏలయన.— కామాంధులై స్త్రీలను బలాత్కరించుచున్న మహమ్మదీయులు వీరు బ్రాహ్మణవైశ్యకన్యలు, వీరుక్షత్రియశూద్రకన్యలు నని యెట్లు నిర్ణయింపఁగలిగిరి? ఒకవేళ నిర్ణయింపఁగలిగిరని తలంతము. క్షత్రియశూద్రకన్యలనువిడచి బ్రాహ్మణవైశ్యకన్యలనుమాత్రమే బలాత్కారముఁ జేయుటకుఁ గారణమేమి? క్షత్రియశూద్రకన్యలు సౌందర్యవిహీనలును, బ్రాహ్మణవైశ్యకన్యలు సౌందర్యవతులును నగుటచే క్షత్రియశూద్రకన్యలనువదలి బ్రాహ్మణవైశ్యకన్యలను బలాత్కరించిరని చెప్పుదురా? ఇదియు విరుద్ధమె. ఏమన? పూర్వమున సీత, దమయంతి, ద్రౌపది మున్నగు నారీమణులును మహమ్మదీయపరిపాలనకాలమునఁ బద్మిని, విమల, మొదలగు సతీతిలకములును ననన్యసామాన్యలావణ్యవతులై క్షత్రియకులమున జననమందిరనుకథలు కనవచ్చుచున్నవి. కాన క్షత్రియశూద్రులందును గొందఱు సౌందర్యవతులుండవచ్చును. బ్రాహ్మణవైశ్యకన్యలలోమాత్రమందఱు సౌందర్యవతులైయున్నారా? లేరు. కాఁబట్టి సౌందర్యవతులు కానుకారణమున క్షత్రియశూద్రకన్యలను వదిలి సౌందర్యవతులను పో

తుష్కులచే బ్రాహ్మణవైశ్య కన్యలను బలాత్కరించిరనుమాట నిరస్తమగుచున్నది. వాదము కొఱకు బ్రాహ్మణవైశ్యకన్యలు చక్కనివారగుటవలన మహమ్మదీయులు బలాత్కరించిరనితలంతము. ఇదియును నిలుచునట్లు కనుపడదు. అదేమన. — దేశసంరక్షణ గావించుచున్న క్షత్రియశూద్రసోదరులు తమపరిపాలితులలోని బ్రాహ్మణవైశ్యకన్యలను దురకలు బలాత్కారముగాఁ గొనిపోవుచుండఁగా నేలనివారింపలేదు? నివారించినయెడ బాల్యవివాహాచారము మహమ్మదీయబలాత్కారము వలనఁ గలిగినదనుట తప్పగును. నివారింపలేదనెదరా? దానికిఁ గారణ మేమి? క్షత్రియులు వారి నెదిరింపలేకపోయిరని చెప్పెదరా? ఎదిరింపలేనపుడు వారిలో సౌందర్యవతులగు కన్యల నేల జెఱఁగొనిపోయియుండలేదు? అప్పు డిట్లు సమాధానముఁ జెప్పవలెను. అదేమనఁగా క్షత్రియశూద్రులు తమకన్యలను బలాత్కరింపకుండను విడల బ్రాహ్మణవైశ్యకన్యలను; (కప్పతన్ను నెత్తుకొనితిరిగినయెడ మిగిలినకప్పలను దినని చ్చెదనని పాముతో సంధిఁజేసికొనినట్లు) బలాత్కరింపనిచ్చెదమని సంధిఁజేసికొనిరా? ఇట్లని యేచరిత్రలందైనఁ గలదా? ఇది యంతమాత్రమును విశ్వసింపఁదగినదికాదు. మన క్షత్రియశూద్రసోదరులు తమయంతరనాశములఁ బ్రాణవాయువు సంచారముఁజేయుచుండఁగా స్వార్థపరులై యింతటినీచసంధికి దిగుదురని విరోధులు తలంతురా? తలంపరు. పోనిండు, వాదమునిమిత్తము మన క్షత్రియసోదరు లిట్టి నీచసంధికి నంగీకరించిరని యుంచుదము, ఇదియును నిలువనేరదు. ఏలయన, రాజపుత్రస్థానచరిత్రలు మనము చదివిచూచినచో నందెన్నిపర్యాయములో క్షత్రియాంగన లెందఱు మహమ్మదీయబలాత్కారములకు వెఱచి జోహారు (అగ్నిగుండప్రవేశము) లు కావించినట్లు వర్ణింపఁబడియున్నదో చూడుఁడు. సామాన్యక్షత్రియాంగనలమాట కేంచెము కాలమటుంచుఁడు, శ్రీ భీమసింగుమహారాజాగారి సతీతిలకమును మూర్తీభూత సౌందర్యజనపంచాపాళినను నసామాన్యలావణ్యవతిని సంతానవతిని, పతివ్రతాశిరోమణిని పద్మినీదేవిని దనకు దేవేరిని గానొసంగిన రణమునుమాని పోదునని యలాయుద్దీను మహమ్మదీయచక్రవర్తిగారే సంధినడిపినట్లు సంస్కారశిరోభూషణులగు శ్రీయుత చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు "హేమలతయను గ్రంథమునందు ౮౪వ పుటలో నీక్రిందిరీతిఁ జెప్పియున్నారు "భీమసింగుమహారాజు భార్యయగు శ్రీ పద్మినిని జక్రవర్తికి సమర్పించినపక్షమున నాతఁడు చిత్తూరుముట్టడిమాని స్వదేశమునకరుగుటకు సమ్మతించుననిచక్రవర్తి రహిమానుఖానుచే సందేశముపంపుటచే నభిమానధనులగు రాజపుత్రులు కోపాగ్ని ప్రజ్వరిల్లి శాత్రవారణ్యమును దహింపఁ గృతప్రతిజ్ఞులైరి." చరిత్ర లిట్లు దెలుపుచుండఁగా మనసోదరులు క్షత్రియాదులు సంధిఁజేసికొని తమజాతికన్యలను మహమ్మదీయులబారిఁబడనుండఁ గాఁ బో

దుకొని బ్రాహ్మణాదికన్యలవిషయమై యుపేక్షించిరనుట దూష్యముగుచున్నది. దీని
బట్టి బాల్యవివాహములు మహమ్మదీయబలాత్కారజన్యకములని యన మూర్తిద్వయః
వ్రాసినవ్రాత యథార్థ రమణీయముగానున్నదని ప్రాజ్ఞులు గ్రహింపకపోరు.
శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు కల్పనాకథ నాధారముచేసికొని బాల్యవివాహము
మధ్యకాలాగతములని తెలిపినను వారివ్యాఖ్యమున రజస్వలావివాహములుమాత్రము కూ
వని తెలుపుటయే కాక శాస్త్రాధారములతో రజస్వలావివాహములను గావించు కొ
క్షత్రియశూద్రులనుగూడ "రజస్వలా తత్పూర్వవివాహముల చేసికొనునట్లు శాసించ
యుండవని కోరుచున్నాఁడను" అని పరిభూష్యము వారికి విన్నవించినందులకు క్షత్రియశూ
ద్రసోదరులు శ్రీశాస్త్రిగారిని భూషింతురో దూషింతురో చెప్పఁజాలము కాని మే
మాత్రము శ్రీవారికిఁ గృతజ్ఞులమైయున్నాము. ఒక్క విన్నపము కలదు. శ్రీకృష్ణ
మూర్తిశాస్త్రిగారు ఉభయభాషాపండితులును కవిరాజబిరుదాంకితులు నైయుండి "క్షత్రి
యులు శూద్రులు మొదలగుకన్యకలనుగూడ నతిబాల్యవివాహములు చేయుట తగదు"
అను నొక యద్భుతవాక్యమును బ్రసాదించియున్నారు. ఇంతవరకు మేమే కాక లోకు
లందఱును బ్రాహ్మణ వైశ్యసంఘములందువలెనే క్షత్రియశూద్రసంఘములందును గొం
దఱు పురుషులును, గొందఱు స్త్రీలును గలరనితలంచుచున్నారు. ఇట్లుండఁగా క్షత్రి
యులు, శూద్రులు, మొదలగుకన్యలు" అని వ్రాయుటచే క్షత్రియశూద్రసంఘములలో
బురుషులులేక యందఱు స్త్రీలుగానే యున్నారని శ్రీశాస్త్రి వ్రాసియున్నట్లు తెలియ
వచ్చినది. ఇట్లు వ్రాయఁదగునా? పాపము! క్షత్రియశూద్ర సంఘములలోని పురుషు
లు వీరికేమియపకారము చేసిరి? దీనితో మాకేమి? ఇంతటితోఁ జరిత్రవాదము ముగిసి
స్వయంవరవివాహములవలన వ్యభిచారము వృద్ధియగును. దానినుండి స్త్రీలనురక్షించు
కష్టము.

స్త్రీసంరక్షణము.

ఏదేశమందైనను నేసంఘమందైనను బురుషమాత్రుని కెల్ల స్త్రీరక్షణ మత్యావశ్యక
మైనకార్యము. వారు పవిత్రులుగనున్న గృహము కులము పవిత్రములుగనుండును
వా రపవిత్రలైన గృహమును గులమును నపవిత్రములగుచున్నవి. మనుస్మృతి, అధ్యాయ
ము 9 శ్లోకము 5 "సూక్ష్మేభ్యోపి ప్రసంగేభ్యః, స్త్రియోరక్ష్యా
విశేషతః, ద్వయోర్హి కులయోశ్శోకమావహేయు రరక్షితాః" దుష్టాచారసంపాద
ములయిన దుష్టులసాంగత్యములు స్వల్పములైనను వానినుండి స్త్రీలు మిక్కిలి రక్షింప
దగినవారు. అట్లు రక్షింపఁబడరేని పుట్టినయింటికిని మెట్టినయింటికిని దుఃఖమునుగల్గి

మచున్నారు,, అని తెలుపుచున్నది. దీనింబట్టి యొవఁడు తనకులము దుఃఖరహితముగా నుండఁగోరునో వాఁడు స్త్రీని రక్షించుకొనవలయునని తేలినది, ఇంతియకాదు ఈ స్త్రీ రక్షణమువలన నింక ననేకఫలములుకలవు. వానింగూర్చి శ్లోకము 7 ,,స్వాం ప్రసూతిం చరిత్రంచ కుల మాత్మానమేవచ, స్వంచధర్మం ప్రయత్నేన జాయాంరక్షన్హి రక్షతి,, భార్యను గాఁపాడువాఁడు తనసంతతిని, శిష్టాచారమును, గులమును, దనను, దన వైదికధర్మమును వీని శ్రద్ధతోఁ గాపాడినవాఁడగుచున్నాఁడు,, అని చెప్పుచున్నది. దీనింబట్టి స్త్రీరక్షణమువలన సంతానమును, సదాచారమును గులమును ధర్మమును బురుషుఁడు కాపాడుచున్నవాఁడని తెలియవచ్చుచున్నది. రజస్వలలగుకన్యకలకు వివాహముచేయక కన్యలకు స్వయంవరవివాహాధికారము నిచ్చినయెడల వెనుకఁదెలిపిన ధర్మములన్నియు నశించుననుటకు సంశయముకలదా? లేదు. అదేమన? స్వయంవరముఁజేసికొనఁబోవుకన్య స్వజాతిపురుషునే వరించుననువిశ్వాసము లేదుకావునను స్వయంవరవివాహముఁజేసికొనఁబోవు పురుషుఁడైనను స్వజాతికన్యనే వరించుననునమ్మకము లేదు కావునను స్వయంవరవివాహము లరిష్టదాయకములని తేలినది. 9 శ్లోకము ,,యాదృశం భజతేహి స్త్రీ సుతంసూతే తథావిధం, తస్మాత్ప్రజావిశుద్ధ్యర్థం స్త్రియంరక్షేత్ప్రయత్నతః,, స్త్రీ యెటువంటిపురుషుని గూడుచున్నారో వానివంటిపుత్రునిఁ గనుచున్నారు. కావున బరిశుద్ధుఁడైన పుత్రుఁడు పుట్టుటకై శ్రద్ధతో భార్యను వ్యభిచారదోషమునుజెందనీక కాపాడవలయును,, అని చెప్పుచున్నది. ఇప్పటి లోకానుభవముం బట్టిచూడఁగను సోదరులుకోరుచున్న స్వయంవరవివాహములవలన స్త్రీలువివాహమునకు ముందే వ్యభిచారిణులుకాకయుండుటకు నవకాశములేదని తేలుచున్నది. ఈవిషయ మిదివరకనుభవవాదములో నిరూపింపఁబడియున్నది. 14 శ్లోకము ,,నైతా రూపం పరీక్షంతే నాసాం వయసిసంస్థితిః, సురూపంవా విరూపంవా పుమానిత్యేవభుంజతే,, స్త్రీలు పురుషుల చక్కఁదనము గాని వయస్సును గాని విచారింపక వారెట్టివారైనను పురుషులైనంతమాత్రముననే వారినిఁ బొందుదురు.'' అని చెప్పుచున్నది. కావున వారిరక్షణ యవసరము. ఇంతవఱకుఁ గ్రియావ్యభిచారమునుండి స్త్రీలను గాపాడవలసిన విధము తెలుపఁబడియున్నది. ఇఁకమీఁద స్త్రీమానసవ్యభిచారమువలనఁగలుగు ననర్థముం గూర్చి ముచ్చటించుచున్నవారము. పురుషుని మానసికవ్యభిచారమువలన నాతనికొక్కింత శుక్లనష్టముకలుగును గాని దానఁ గుటుంబమునకు హానికలుగనేరదు. ఇఁక స్త్రీల మానసవ్యభిచారమటువంటిదికాదు. అది యాపెవలనఁగలుగఁబోవు సంతానము నంతను మూఁడుతరములదాక నపవిత్రతగలదానినిగాఁ జేయును. ఈవిషయమును గూర్చి

పరిధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు

2 రాజా కోటగిరి వెంకటకృష్ణారావు బహాదరు కుమార జమీాందారుగారు, గంపలగూడెం.

సహాయులు.

17 పాకుంట శంకరరావు దేశపాండ్యాగారు-జగిత్యాల.

18 త్రైవర్ణనం సీతారామరావుగారు-వకీల్-కంథంమెట్టు.

19 మల్లాది కామయ్యగారు, చింతపల్లివారి సంస్థానం గుంటూరు,

20 శివపురపు వీరభద్రపాకయాజిగారు, సికిందరాబాదు

21 చిప్పకుల అప్పయ్యశాస్త్రిగారు, సికిందరాబాదు

ఈనెల సొమ్ము చెల్లించిన చందాదారులు.

1 శారదావిలాస పుస్తకభాండాగారము

2 చిరుమామిళ్ళ లక్ష్మీనారాయణప్రసాదుగారు, హెడ్గుర్కు, కలెక్టరాఫీసు, గుంటూరు.

3 రెంటాల పున్నయ్యగారు, అసిస్టాంటుకరణం, మాడుగల.

4 ఉలిగుండం రంగారావుగారు, ప్లీడరు, గుంటూరు

5 పుల్లేపు సాంబమూర్తిగారు, అసిస్టాంటుకరణం, గుడిమెల్లంక

6 పుచ్చా పట్టాభిరామయ్యగారు, అసిస్టాంటుకరణం, తుమ్మలచెర్వు

7 పుల్చి రామయ్యగారు, పెరికలపూడి

8 జంధ్యాల నారాయణమూర్తిగారు, సబ్ డివిజనుఆఫీసరు, మద్రాసు

9 ఘుడియారం వెంకటశివశాస్త్రిగారు, సంగంజాగర్లమూడి

10 జంపని వెంకయ్యగారు, జూపూడి

11 రెంటాల వెంకయ్యగారు, కరణం, మాడుగల

12 దావులూరి పట్టాభిరామయ్యగారు, కంట్రాక్టరు, పొన్నూరు

13 లంకా అంబయ్యశాస్త్రిగారు, అంబాపురం

14 దిడుగు కాంతయ్యగారు, కొదమగుండ్ల

15 పిరాట్ల సత్యనారాయణగారు, చింతపల్లి

16 చింతపల్లి రాఘవయ్యగారు, కరణం, చింతపల్లి

17 చల్లా సుబ్రహ్మణ్యంగారు, కారెంపూడి

18 ముండ్లపాటి రామనాథరావుగారు, ముండ్లపాడు